

కార్డెన్ సెర్చ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండల కేంద్రంలో స్థానిక పోలీసులు సీఐ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బీసీ కాలనీలో పోలీసులు శనివారం తెల్లవారుజామున కార్డెన్ సెర్చ్ నిర్వహించి 52 బైకులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు ఈ సెర్చ్‌లో భాగంగా ఇంటింటిని తనిఖీ చేసి అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఉన్నారా అని ఆరా తీశారు. ఎలాంటి పత్రాలు లేకుండా ఉన్న వాహనాలను పరిశీలించి, పత్రాలు లేకుండా ఉన్న 52 బైక్లను, రెండు ఆటోలను, ఒక కార్ స్వాధీన పరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సైదాబాబు, ఏఎస్ఐ సర్వరాజ్‌ఖాన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

ఆదివారం 18 జూన్ 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	41.0	25.2
సూర్యాపేట	42.7	31.0
యాదాద్రిభువనగిరి	44.7	35.5

కాంగ్రెస్‌కు... పూర్వవైభవం వచ్చేనా..!

సొంతగూటికి రాజగోపాల్ రెడ్డి ! అధికారమే లక్ష్యమంటున్న అధిష్టానం

తెలంగాణలో బీజేపీ రోజు రోజుకు బలహీనపడడం, కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ కు అనుకూలంగా రావడం వల్ల మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పునర్ ఆలోచనలో పడ్డట్టు ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్‌లోకి ఆయన రాక దాదాపుగా ఖరారు అయినట్టేనని నియోజకవర్గంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. త్వరలో జరగనున్న ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలుస్తుంది. ఇందుకు కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీ నుంచి దిగ్విజయ్ సింగ్ రాష్ట్రం నుంచి రేవంత్ రెడ్డి రంగంలోకి దిగి ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది.



నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

కాంగ్రెస్‌కు ఆదరణ పెరుగుతుండడంతో బీజేపీ విసిరిన వలలో చిక్కుకున్న మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పునరాలోచనలో పడ్డట్టు తెలుస్తుంది.ఇప్పటికే రాజగోపాల్ రెడ్డితో ఢిల్లీ నుంచి దిగ్విజయ సింగ్ రాష్ట్రం నుంచి రేవంత్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు చర్చించినట్టు ప్రచారం జరుగుతుంది. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు చర్చ జరుగుతుంది.రాజగోపాల్ రెడ్డికి స్వయాన అన్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సైతం తన తమ్ముడు కాంగ్రెస్ లోకి వస్తారని బహిరంగంగానే చెప్తున్నారు. తను ఏ క్షణంలో ఏ నిర్ణయం తీసుకున్నా తనవెంటే నడవాలని రాజగోపాల్ రెడ్డి ఇప్పటికే ఆయన వెంట కాంగ్రెస్ నే వీడీ బీజేపీకి వచ్చిన నాయకులకు సందేశాలు పంపినట్టు తెలుస్తుంది. పిలుపునందుకున్న మర్రిగూడ మాజీ ఎంపీపీ, చండూరు మాజీ సర్పంచ్ ఇప్పటికే బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరారు.

రాజగోపాల్ రెడ్డికి మునుగోడు టికెట్ ఇచ్చేనా?

కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది చివరి వరకు పదవిలో కొనసాగకుండా బీజేపీ ఎరలో చిక్కుకున్న రాజగోపాల్ రెడ్డి మధ్యంతరంగా రాజీనామా చేసి ఉపఎన్నికకు కారకుడయ్యారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చిన్నా భిన్నం అయింది. ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఆశించి అప్పుడే పార్టీలో చేరిన చలమల కృష్ణారెడ్డి కార్యకర్తలకు తాను అండగా ఉంటానంటూ భరోసా కల్పించారు. కార్యకర్తలకు అండగా నిలిచి కార్యక్రమాలు చేపట్టారు. అంతకుముందు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న మాజీమంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి కూతురు పాల్వాయి స్రవంతి ఉపఎన్నికల్లో టికెట్ సాధించి ఓటమికి గురైంది. ఓడిపోయిన కార్యకర్తలకు అండగా ఉంటానంటూ పండగలకు వివాహ కార్యక్రమాలకు హాజరవుతూ తనకు తోచినంత ఆర్థిక సాయం అందజేస్తుంది. అధిష్టానంతో పూర్తి హామీలు తీసుకున్న చలమల కృష్ణారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ గ్రామ మండల బ్లాక్ స్థాయి కమిటీలను వేస్తూ అనునిత్యం కార్యకర్తలతో కలిసి ఉంటున్నారు.తనే ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించుకున్నారు. రాజగోపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ లోకి వస్తే మునుగోడు టికెట్ రాజగోపాల్ రెడ్డికి ఇస్తారా! ఇవ్వరా అనే చర్చ జోరుగా సాగుతుంది.

భువనగిరి ఎంపీ టికెట్ ఇస్తారు

తిరిగి కాంగ్రెస్‌కు రావాలని రాజగోపాల్ రెడ్డితో ఆ పార్టీ అధిష్టానం జరిపిన చర్చల సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మునుగోడు కాకుంటే ఎల్బీనగర్ లేదంటే ఆలేరుల్లో ఏదైనా ఒకచోట పోటీ చేసే అవకాశం కల్పించాలని రాజగోపాల్ రెడ్డి అది స్థానం దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలుస్తుంది. గతంలో ఎంపీగా గెలుపొందిన అనుభవం ఉన్నందున పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యేలను గెలిపించుకునేందుకు మీసేవలు పార్టీకి అవసరం ఉన్నాయని ఎంపీగా గెలుపొంది కేంద్రంలో రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ఆదేశించినట్టు ప్రచారం జరుగుతుంది.

మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తా
టీపీసీసీ కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి



మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వస్తానంటే మనస్ఫూర్తిగా ఆహ్వానించే వారిలో ముందు వరుసలో ఉంటా. నాకు ఎలాంటి ద్వేషం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకు రావడమే మా లక్ష్యం. కార్యకర్తలు అదే లక్ష్యంతో పని చేస్తున్నారు. ఎవరిని ఎక్కడ నుంచి పోటీ చేయించాలన్నది పార్టీ అధిష్టానం చూసుకుంటుంది. అధిష్టానం ఆదేశాలను శిరసా వహిస్తా. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొందుతారు.

బీఆర్ఎస్ ను ఓడించడమే మా లక్ష్యం
ఏఐసీసీ మాజీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి



తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నదే మా లక్ష్యం.రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ లోకి తిరిగి వస్తానంటే ఇష్ట పూర్తిగా స్వాగతిస్తా.బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పనిచేసేందుకు ఏ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లోకి వస్తానన్నా వద్దనేది లేదు.ఎవరు ఎక్కడ పోటీ చేయాలి,ఎక్కడ పని చేయాలి అనే విషయాలు అధిష్టానం చూసుకుంటుంది.అధిష్టానం ఆదేశాలను పాటిస్తా.మునుగోడు లో ఎవరికి టికెట్ ఇచ్చినా ఇష్ట పూర్తిగా ప్రచారం చేసి అభ్యర్థి గెలుపు కోసం పని చేస్తా. కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు పోతా.

రైతుల రుణమాఫీ వెంటనే ప్రకటించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో రైతంగానికి లక్షలోపు రుణాలు మాఫీ చేస్తామని నేటికి రుణమాఫీ ప్రకటించకపోవడం ఏమిటని, రైతులకు వెంటనే రుణమాఫీ ప్రకటించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం సీపీఐ(ఎం) నల్లగొండ మండల కమిటీ సమావేశం దొడ్డి కొమరయ్య భవనంలో ఉప్పుల గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యానికి డబ్బులు వెంటనే ఖాతాలలో జమ చేయాలన్నారు. రైతాంగం తిరిగి నాట్లు పోసుకునే సీజన్ వచ్చినప్పటికీ పెట్టుబడి లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, వెంటనే పెండింగ్ బిల్లుల డబ్బులు వేయాలన్నారు. రైతులకు రుణమాఫీ చేయకపోగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ నడ్డి విరుస్తున్నారని తెలిపారు. బ్యాంకులో బలవంతంగా రైతుల ద్వారా ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఆరోపంచారు. రైతుల రుణమాఫీ చేయాలని ఈనెల 22న జిల్లా కోపరేటివ్ బ్యాంకు ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ధరణిలో ఉన్న లోపాలను సవరించి రైతుల భూములకు పట్టాలు పంపిణీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న భూముల సర్వేలు నిర్వహించి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా భూమి పట్టా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ మండలంలో సాగునీటి వనరులైన చిన్ననీటి పంట కాలువలను వెంటనే తీయించి ప్రతి ఎకరాకు నీరు అందించే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. నర్సింగ్ బట్ల వద్ద గల మోటారు పంపు చెట్లను తిరిగి పునరుద్ధరించి దోమలపల్లి కాలువ నర్సింగ్ బట్ల చెరువు నింపాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, జిల్లా అంజయ్య, పోలే సత్యనారాయణ, బొల్లు రవీందర్, గోలి నరసింహ, లింగస్వామి, బొల్లోజు భారతమ్మ, కట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్ ఇవ్వాలని రాస్తారోకో



నవతెలంగాణ-తిరుమలగిరి

క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్లను తక్షణమే ఇవ్వాలని, సర్వర్ పేరుతో లబ్దిదారులను ఆఫీసు చుట్టూ తిప్పుకోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రోడ్డుపై శనివారం రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ వృత్తిదారుల పథకం అప్లికేషన్ కోసం అనేకమంది బీసీ లబ్దిదారులు క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్ల కోసం సుమారు వారం, 15 రోజుల నుండి తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ మీసేవ చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గడువు ముగుస్తుండడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం ఆఫీస్ ఎదుట సుమారుగా గంటన్నర రాస్తారోకో నిర్వహించారు.దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.తహసీల్దార్ రమణారెడ్డి స్పందించి దరఖాస్తు చేసుకున్న వారందరికీ క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్లను గడువుతేదీలోపు అందిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించుకున్నారు.

ప్రొఫెసర్ హరగోపాల్, మేధావులపై ఉపా కేసులను ఎత్తేయాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను



నవతెలంగాణ-నిడమనూరు

తెలంగాణ మేధావి ప్రొఫెసర్ హరగోపాల్‌తో పాటు మరో 152 మంది పై పెట్టిన అక్రమ ఉపా కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అనేక మంది సివిల్స్ విద్యార్థులకు పాఠాలు బోధించడంతో పాటు ప్రజాస్వామిక ఉద్యమాలకు పాఠాలు నేర్పుతూ ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకగా ఉన్న ప్రొఫెసర్ హరగోపాల్‌పై ఉపా కేసు పెట్టడడం సరైంది కాదన్నారు. వృద్ధాప్యంలో ఆయన ఏ ప్రభుత్వ సంస్థలను కూలుస్తాడని ఆయనపై ఉపా కేసులు పెట్టడడం విడ్డూరంగా ఉందన్నారు. ఎప్పుడో మావోయిస్టులతో సమావేశమైనట్లు ఆధారాలు ఉంటే అప్పుడే ఎందుకు అరెస్ట్ చేయలేదని, ఉద్దేశ్యపూర్వకంగానే ప్రజాఉద్యమాలను అణిచివేసే కుట్రల్లో భాగమే ఈ ఉపా కేసులు అని వారు విమర్శించారు. తక్షణమే ఆ ఉపా కేసులు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ కేసులను ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు వింజమూరి శివ, వింజమూరి పుల్లయ్య, ముత్యాలు పాల్గొన్నారు.



ఎఫ్ఎల్‌సీని పరిశీలించిన అదనపు కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాకు వచ్చిన ఓటింగ్ యంత్రాలను సకాలంలో ఎఫ్ఎల్‌సీ పూర్తి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చనున్నట్లు అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ అన్నారు.శనివారం కలెక్టరేట్ నందు ఓటింగ్ యంత్రాల ఎఫ్ఎల్‌సీ కేంద్రాన్ని ఎస్పీ రాజేంద్రప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐఎల్ నుండి జిల్లాకు వచ్చిన బ్యాలెట్ యూనిట్స్ 2019 కంట్రోల్ యూనిట్స్ 1649, వివిపాట్స్ 1783లలో ఇప్పటివరకు బ్యాలెట్ యూనిట్లు 1068, కంట్రోల్ యూనిట్లు 768, వివిప్యాట్స్ 776 లను పరిశీలించి ఎఫ్ఎల్‌సీ చేపట్టామన్నారు.బీయూలు 19, కంట్రోల్ యూనిట్లు 03, వీవీప్యాట్స్ ఒకటి డిఫాల్ట్ ఉన్నట్లు గుర్తించామని తెలిపారు.పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుండి చకిలం రాజేశ్వరరావు, బీజేపీ నుండి అబిడ్, బీఆర్ఎస్ నుండి దేవరసెట్టి సత్యనారాయణ సమక్షంలో ఎఫ్ఎల్‌సీ నిర్వహించామని తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎఫ్ఎల్‌సీలో పోలీస్ బందోబస్తుతో పాటు పటిష్ట ఏర్పాట్లను చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, ఈసీఐఎల్ ఇంజనీర్లు, ఎన్నికల సిబ్బంది, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించి ఆదర్శంగా తీర్చి దిద్దుతానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని 7,18 వా వార్డుల్లో ఆయన పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల్లో మిగిలి ఉన్న డ్రెయినేజీ, సీసీరోడ్డు నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండోచైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి, సిపిఐఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, టిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, గ్రంథాలయచైర్మెన్ ఉడుగు మల్లేష్ గౌడ్, నాయకులు సురకంటి నవీన్ రెడ్డి, తాడూరి పరమేష్, భీమిడి రామిరెడ్డి, తూర్పునూరు మల్లేష్ గౌడ్, నరసింహ గౌడ్, కల్లూరి నర్సిరెడ్డి, ఎండి ఖయ్యూం, తడక అమర్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణపరిధిలోని గోవిందపురం కాలనీలో శనివారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనానికి అదేవిధంగా రూ.8 లక్షల వ్యయంతో నిర్మించనున్న శ్మశానవాటిక, మరో రూ.8లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్లు,డ్రయినేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.ఇప్పటికే గోవిందపురం కాలనీలో ప్రధానరహదారి నిర్మాణం చేశామని పలు అభివృద్ధి కార్యక్రమాలు ఈ కాలనీలో చేయడం వలన కాలనీ రూపురేఖలు మారాయన్నారు.అభివృద్ధి పనులకు నిధులు వెచ్చించి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సైదిరెడ్డిని కౌన్సిలర్, ఇతర నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్,చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, అమర్ పాల్గొన్నారు.

మెగా హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని కోమరబండ సమీపంలో ఉన్న లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్ దగ్గర ఈనెల 19వ తేదీన జరగబోయే మెగా హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ సిబ్బందిని, అధికారులను ఆదేశించారు. శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిన్న పురపాలకసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టణ ప్రగతి దినోత్సవం కార్యక్రమానికి సహకరించిన మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి ఆమె ప్రత్యేకఅభినందనలు తెలిపారు. అనంతరం ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, డీఈ పిచ్చయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌యాదగిరి,ఆర్వో విజయేందర్‌రెడ్డి, పార వీరయ్య, ఈఓ చంద్రశేఖర్, భవాని, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.









ఐలూ రాష్ట్ర మహాసభ దృశ్యాలు

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం 18 జూన్ 2023



పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. నీట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శనివారం తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుంచి విద్య పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకొని క్రమశిక్షణ పట్టుదలతో చదివి మంచి ప్రతిభ కనబరచాలని కోరారు. చదువులో రాణిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని చెప్పారు. జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన పూజ శ్రీ, అక్షయ, మేఘనలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కేఎల్ఎన్ కళాశాల యాజమాన్యం కిరణ్ కుమార్, హనుమంతరెడ్డి, నరేందర్‌రెడ్డి, పిఎల్ న్ రెడ్డి ఉన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు వినతిపత్రం ఇచ్చిన జేఏసీ నాయకులు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఇతర సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న పోరాటాలకు మద్దతు తెలిపాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మెన్ సిహెచ్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించిన పట్టించుకోకుండా వెయ్యి రూపాయలు మాత్రమే వేతనం పెంచి కార్మికులను అవమానపరిచిందని అన్నారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాలు అన్ని ఐక్యమై జేఏసీగా ఏర్పడి పోరాటం చేయాలని నిర్ణయించాయని ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలు పరిష్కరించకపోతే జూన్ 20 తర్వాత ఎప్పుడైనా నిరవదిక సమ్మెలోకి వెళ్తామని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక వినోద్ కుమార్, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు కాశమల్ల రాములు, ఈరిగి ఎల్లేష్, పెరిక కళావతి, పెరిక రాంబాబు, పేర్ల ఈశ్వర్, మేకల నరసింహ, నర్సింగ్ రమేష్ ,కాశమల్ల రవి, కే. సైదమ్మ, ధనమ్మ ఉప్పునూతల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కరాటే ఆత్మ రక్షణకు ఎంతో ఉపయోగం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



కరాటే నేర్చుకోవడం వల్ల దేహదారుఢ్యంతో పాటు అమ్మాయిలకు ఆత్మ రక్షణగా ఉంటుందని ఎంవీఎన్ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ నర్సిరెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జపాన్ కరాటే అసోసియేషన్ ఎంవీఎన్ కరాటే స్పోర్ట్స్ అకాడమీలో అంతర్జాతీయ ప్రపంచ కరాటే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అమ్మాయిలు విద్యతోపాటు కరాటే నేర్చుకోవడం ఎంతైనా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీఎన్ కరాటే డైరెక్టర్ నగేష్‌గౌడ్, విష్ణు, లోకేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల జీపు జాత పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన అంగన్వాడీ ఉద్యోగుల జీపు జాత పోస్టర్‌ను శనివారం స్థానికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని, నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 45వ ఐఎల్‌సి ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం 26వేలు చెల్లించాలన్నారు. పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చెల్లించాలని కోరారు. పెండింగ్లో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన జీపు జాతను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా నాయకులు బొందు పార్వతి, రజిత, నాగమణి, ప్రమీల, అరుణ, జి.లక్ష్మీ, బి.లక్ష్మీ, ఈదమ్మ, ఆయాలు పాల్గొన్నారు.

గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

గుండ్రాంపల్లిలో తాటి చెట్టుపై నుండి కిందపడి తీవ్రంగా గాయపడిన కల్లుగీత కార్మికుడు అంతటి శివలింగం (42) కు ఐదు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనుగుల్ల అచ్చాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో శనివారం శివలింగం ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించి మాట్లాడారు. పేద కుటుంబానికి చెందిన శివలింగంను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట గీత సొసైటీ అధ్యక్షులు బడిగా బక్క శెట్టి, పానుగుల వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

హరితహారాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మండలంలో అధిక సంఖ్యలో మొక్కలు నాటి హరితహారం విజయవంతం చేయాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొక్కలు ప్రజాప్రతినిధులు అధికారులు ఖాళీ స్థలాలను చూసి మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరిగౌడ్ తసీల్దార్ పులి సైదులుగౌడ్, ఎంపీఓ సత్యనారాయణ, ఫారెస్ట్ అధికారి శేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పీపుల్స్ మార్చ్‌ను విజయవంతం చేయండి



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలోకి వస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రకు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. శనివారం పట్టణంలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 19 సోమవారం సాయంత్రం 4గంటలకు తాటికల్‌కు భట్టీ విక్రమార్క చేరుకుంటారని, 20 తేదీ ఆదివారం ఉదయం 8గంటలకు నకిరేకల్‌లోని ప్రధాన చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లీడర్లు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ చేరుకుని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పీసీసీ డెలికేట్ సుంకర్‌బోయిన నర్సింహయాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాసకర్ణాకర్‌రెడ్డి, బొప్పని యాదగిరి, రామగిరి వెంకటేశ్వర్లు, మామిడి కాయలనాగయ్య, మహిళా నాయకులు కొండ అంజమ్మ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు వస్త్రాలు పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నకిరేకల్ మున్సిపల్ కార్మికులకు శనివారం వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, దైద స్వప్న, మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు నామిరెడ్డి కృష్ణారెడ్డి, దేవులపల్లి వెంకన్న, చింతల శ్రీనివాస్‌యాదవ్, ఎండీ.సర్వర్ మియా, నకిరేకల్ నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జి దేవిక, ఎండీ. యూసుఫ్, అబ్దుల్ మజీద్, దీకొండ ధనమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్ పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నార్కట్‌పల్లి : గ్రామములో గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 51 అమలు చేస్తూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ శనివారం నకిరేకల్ నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీ కారోబార్, బిల్ కలెక్టర్, సిపర్, పంపుపరేటర్‌లు మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు కొండ వెంకటయ్య మాట్లాడుతూ ఇప్పటికే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కమిషనర్‌కు నోటీసు అందజేశామని, ఈనెల 20వ తేదీలోపు ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే 21, 22 తేదీలలో సమ్మెకు సిదాంగా ఉండాలని పిలుపునిచ్చారు. 60. జీవో ప్రకారంగా కానీసవేతనం రూ.19500, అర్హులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షకీల్, ఎన్.నరసింహ, ఆజయ్ కుమార్, శీను తదితరులు పాల్గొన్నారు.

పెరమండ్ల లింగయ్యకు నివాళ్లు

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ తహసీల్దార్ పెరుమాళ్ళ లింగయ్య (65) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. శనివారం లింగయ్య పార్థివదేహానికి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్, టీ న్యూస్ సీనియర్ జర్నలిస్టు బట్ట పోతుల ప్రదీప్ పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో జంగిలి నాగరాజు, ఐయిత గోని విజయ్,పెరమండ్ల ప్రణయ్, భరత్ తదితరులు ఉన్నారు.

ధరణి సమస్యలను పరిష్కరించాలి

- రైతులకు పాస్ పుస్తకాలను ఇవ్వాలి
- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండ శ్రీశైలం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ధరణిలో ప్రధానంగా తలెత్తుతున్న 20 రకాల భూ సమస్యలను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని పెండింగ్లో ఉన్న పాస్ పుస్తకాలను ఇప్పించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ టీ. వినయ్‌కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత రెవిన్యూ చట్టాలను రద్దుచేసి ధరణి ద్వారా భూ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిదని, ధరణితో భూ సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ధరణిలో తలెత్తుతున్న 20 రకాల తప్పులను సరిచేయాలని రాష్ట్ర క్యాబినెట్ కమిటీ మంత్రి హరీశ్‌రావు నాయకత్వంలో తప్పులను గుర్తించిందని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా ధరణి మారిందని వారి వద్ద ఉన్న డబ్బులతో అధికారులు, కోర్టులను ఆశ్రయిస్తూ తగాదాలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. చిన్న, సన్నకారు రైతులు, దళితులు, బహుజనులు ఆర్థికంగా లేకపోవడం వల్ల వారికి తీవ్రంగా నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ధరణిలో భూమి ఎక్కువగా ఉన్న వారికి తక్కువగా.. తక్కువగా ఉన్న వారికి ఎక్కువగా ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసుకోవడం జరుగుతుందని, వీటిపై రైతులు దరఖాస్తులు ఇస్తే వాటిని పరిష్కారం చేయకుండా పక్కకు పెడుతున్నారని ఆరోపించారు. పహాని రికార్డులలో కొంతమంది రైతుల భూమి కనిపించకుండా పోవడం, గ్రామాలలోని వ్యక్తుల పేర్లు ఆన్‌లైన్ రికార్డులలో రావడం జరుగుతుందని పేర్కొన్నారు. ధరణి పేరుతో జరుగుతున్న 20 రకాల తప్పులను సరిచేసి, రికార్డులను మార్పు చేసి, పాస్ పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు పాస్ పుస్తకాలను ఇప్పించాలని కలెక్టర్‌ను కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీసీబీ మాజీ వైస్ చైర్మెన్ హాసీం, రైతు సంఘం నాయకులు కుంభం కృష్ణారెడ్డి, వాసిపాక ముత్తిలింగం, ఐతరాజు నరసింహ, కే. మల్లేశం, వృత్తిదారుల సంఘం నాయకులు గంజి మురళి, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

రుణ వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరించాలి

ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని ఏకకాలంలో చేయాలని, రుణ వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. రైతుల రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల రుణమాఫీ చేస్తామని ప్రకటించి నాలుగు సంవత్సరాలు దాటిన రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీలు పేరుకపోయి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. 2023 ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేటి వరకు 25 శాతం మేరకే రుణమాఫీ చేశారని ఇంకా 75 శాతం రుణమాఫీ చేయకపోవడంతో ప్రస్తుత సీజన్‌లో రైతులు పెట్టుబడులు పెట్టడానికి అవస్థలు పడాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. లక్ష వరకు ఉన్నా రుణాన్ని మాఫీ చేసి రుణపరిమితిని పెంచాలని, నాబార్డ్ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంటల వారీగా రుణాలను రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీసీబీ మాజీ వైస్ చైర్మెన్ హాసీం, రైతు సంఘం నాయకులు కుంభం కృష్ణారెడ్డి, వాసిపాక ముత్తిలింగం, ఐతరాజు నరసింహ, కే. మల్లేశం, వృత్తిదారుల సంఘం నాయకులు గంజి మురళి, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి ఫలాలు సద్వినియోగం చేసుకోవాలి

- దశాబ్ది ఉత్సవాలలో జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-దేవరకొండ


దేవరకొండ

తెలంగాణలో ప్రగతి ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం స్థానిక సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో గిరి దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 2014 తరువాత తెలంగాణలో వచ్చిన మార్పు వివిధ రంగాల్లో జరిగిన అభివృద్ధి శాఖల వారీగా దశాబ్ది ఉత్సవాలలో గుర్తు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 500 జనాభా గల తండాలను స్థానిక గిరిజనులే పరిపాలించుకునే విధంగా గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరిపాలన వికేంద్రీకరణ వలన నూతన భవనాల నిర్మాణం, అధికారులు, అవసరానికి సరిపడా నిధులు, మౌలిక వసతులు ఏర్పడినట్లు తెలిపారు. మంచి విద్య ,భోజనం, ప్రభుత్వ పాఠశాలలో ,హాస్టల్లో ఏర్పాటు చేయడం వల్ల చదువు కోసం పోటీ ఏర్పడిందన్నారు. సంక్షేమం ,అభివృద్ధి తో పాటు గిరిజన, సాంస్కృతి సాంప్రదాయాలు ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జిల్లాలో గిరిజన శిశు అమ్మకాలు నిర్మూలించడం జరిగిందని రాష్ట్ర ట్రైకా చైర్మెన్ రాంచందర్ నాయక్ అన్నారు. గిరిజన అభివృద్ధికి కేసీఆర్ ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు చేపట్టాడని, గిరిజనులు సీఎం కేసీఆర్‌ను గౌరవించి ఆదరించాలన్నారు. నియోజకవర్గంలో త్వరలో గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వనున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. పీఏ పల్లి, చందంపేట, నేరేడుగోము, మండలాలలో కొన్ని పోడు భూముల సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. గిరిజన దేవాలయాలలో ధూప దీప నైవేద్యం కోసం నిధులు మంజూరు కోసం కృషి చేస్తానన్నారు. నియోజకవర్గం గిరిజనులు, గిరిజన దినోత్సవం జరుపుకోవడం ఐక్యతకు చిహ్నం అన్నారు. అంతకుముందు స్థానిక బాలుర జూనియర్ కళాశాల ఆవరణ నుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న సాయి రమ్య ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. గిరిజన సాంప్రదాయ నృత్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీడీఓ రాజ్ కుమార్, ఆర్డిఓ గోపి రామ్, నేరేడు కొమ్ము ఎంపీపీ పద్మ, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం డివిజన్ అధ్యక్షులు కేతావత్ లక్ష్మణ్‌నాయక్, మాజీ మున్సిపల్ చైర్మెన్ వత్య దేవేందర్‌నాయక్, నేనావత్ రాంబాబునాయక్, శ్రీనునాయక్, టీవీ యాన్‌రెడ్డి, బిక్కునాయక్, తదితరులు పాల్గొన్నారు.

తండాలను గ్రామాలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గిరిజన తండాలన్నిటిని గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్‌నాయక్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుర్రపుతండా గ్రామంలో 20 లక్షల


కొండమల్లేపల్లి

రూపాయలతో నిర్మించే నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, ట్రై కార్ చైర్మన్ రామచంద్రనాయక్, రైతుబంధు అధ్యక్షులు కేసాను లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్ .దసురునాయక్, జెడ్పీటీసీ సలహాదారుడు పీ.యుగంధర్‌రెడ్డి, సర్పంచ్ రమావత్ అనిత రాములు నాయక్, టీవీఎన్ రెడ్డి, ఎంపీటీసీ జగన్ నాయక్, సర్పంచులు ఆర్.రామునాయక్, భీమ్ సింగ్‌నాయక్, ఎలిమినేట్ సాయి, ఎంపీడీవో బాల్రాజ్ రెడ్డి, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడరూరల్ : మారుమూల తండాలను గ్రామపంచాయతీలుగా చేసి వాటి అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని, గిరిజనుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా శనివారం మండలంలోని లావుడితండా, ధీరావత్ తండా, దుబ్బ తండ గ్రామపంచాయతీలో నిర్వహించిన గిరిజన ఉత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తండాల్లో మౌలిక వసతులు కల్పన కోసం సీఎం కేసీఆర్ అనేక నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 53 నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి ఎస్‌టిఎస్‌డిఎఫ్ ద్వారా 30 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని అన్ని తండాల్లో లింకు రోడ్లు, బీటి రోడ్లను ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా ఒక కోటి రూపాయలతో పట్టణ నడిబొడ్డున గిరిజన ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ భవనాన్ని నిర్మించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో చైర్మన్ తిప్పని విజయసింహరెడ్డి, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి సైదులు, గడబోజి ఏడుకొండలు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ ప్రజలు, గిరిజనలు పాల్గొన్నారు.


మిర్యాలగూడరూరల్

కళాశాల భవనంకు ముహూర్తం ఎప్పుడు?

- విద్యార్థుల జీవితాలతో చెలగాటమా
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ డిమాండ్ చేశారు. డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని ప్రారంభించి దాదాపు 5సంవత్సరాలు అవుతున్నా నేటికీ పూర్తి కాకుండానే ఉందన్నారు. మిర్యాలగూడ చుట్టూ ప్రక్కల గ్రామీణ ప్రాంతాల నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులపై నీళ్ళు చల్లుతున్నారన్నారు. ఈ కళాశాలలో సుమారు 1500 మంది విద్యను కొనసాగిస్తున్నారని, తరగతి గదులు సరిపడా లేక విద్యార్థుల చదువు చెట్లకిందనే విద్య అభ్యసిస్తున్నారని చెప్పారు. విద్యా సంవత్సరంలోకి అడుగు పెడుతున్న విద్యార్థి లోకానికి అసంపూర్తిగా ఉన్న భవనమే స్వాగతం పలుకుతున్నదన్నారు. కేటీఆర్ మిర్యాలగూడకు వచ్చినప్పుడు తక్కువ నిధులు వచ్చినవి అధిక నిధులు కేటాయిస్తామని చెప్పి ఇప్పటివరకు నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. ప్రయివేటు కార్పొరేట్ కళాశాలల కంటే దీటుగా మంచి ఫలితాలు వస్తున్నాయని అయినా ప్రభుత్వ కళాశాల భవనంపై ప్రజాప్రతినిదులు దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి అసంపూర్తిగా ఉన్న కళాశాల భవనాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ధీరావత్ శ్రీను నాయక్, డివిజన్ కార్యదర్శి కోర్ర సైదానాయక్, రవి, రాజు, భారత్, సురేష్, రెహ్మాన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టాలి

నవతెలంగాణ-దామరచర్ల

నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దామరచర్ల తహశీల్దార్ కార్యాలయంలో శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాలోతు వినోద్ మాట్లాడుతూ మండలంలో నకిలీ విత్తనాల అమ్మకాలు జోరుగా జరుగుతున్నట్లు ఆరోపించారు. గతంలో పలుమార్లు నకిలీ విత్తనాల వలన రైతులు మోసపోయినట్లు చెప్పారు. రైతులను దృష్టిలో పెట్టుకొని రెవెన్యూ ,వ్యవసాయ ,పోలీస్ శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించి ఈ నకిలి విత్తనాల బారి నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నష్టపోయిన రైతులందరిని సమీకరించి పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపానాయక్, దయానంద్, ఖాజా, ఎర్ర నాయక్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల పర్యవేక్షణ లోపంతో వేతనాలు రావడం లేదు

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-వేములపల్లి



ఉపాధి హామీ చట్టంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలంగా కార్మికులకు నెలల తరబడి వేతనాలు రావడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య అన్నారు. శనివారం వేములపల్లి మండలంలోని బుగ్గబాయ్‌గూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీలో పని చేస్తున్న కార్మికులను సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని, అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా ఉపాధి కార్మికులు అనేక సమస్యల్ని ఎదుర్కొంటూ ఇబ్బందులు పడుతున్నారని, చేసిన పనులకు వేతనాలు సంవత్సరాల తరబడి రావటం లేదన్నారు. దీని ఫలితంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఎదుర్కొంటున్నారని చెప్పారు. వామపక్షాలు వ్యవసాయ కార్మిక సంఘాలు అనేక సంవత్సరాలు పోరాటం చేయడం మూలంగా ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం తీసివేసే ఆలోచనతో క్రమేపి బడ్జెట్‌లో నిధుల కోత విధిస్తూ ఉందని తెలిపారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా అందరి జీతభత్యాలు పెరుగుతున్నాయని, వ్యవసాయ కార్మికుల జీత బత్యాలు మాత్రం పెరగడం లేదన్నారు. వ్యవసాయ రంగంలో పని దొరకని సమయంలో వ్యవసాయ కార్మికులు పట్టణాలకు వలసకు వెళుతున్నారని అక్కడ కూడా కనీస వేతనాలు అమలు జరగడం లేదన్నారు. కార్మికుడికి కనీస వేతనాలు అమలు చేయాలని, పని ప్రదేశంలో సౌకర్యాలు, రక్షణ కల్పించి స్త్రీ పురుష భేదం లేకుండా వేతనాలు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారంగా ఇవ్వాలని కోరారు. పని ప్రదేశంలో ఉదయం ఏడు గంటలకు సాయంత్రం ఐదు గంటలకు రెండు సార్లు ఫోటోలు దిగి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేస్తానే వేతనాలు ఇస్తామని చెబుతుంది. ఈ కొత్త విధానాలను రద్దు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మిర్యాలగూడ మండల కార్యదర్శి పిల్లుట్ల సైదులు, మాడుగులపల్లి మండల కార్యదర్శి బొంగరాల వెంకన్న, వేములపల్లి మండల అధ్యక్షులు మారయ్య, బుగ్గబాయ్‌గూడెం గ్రామ అధ్యక్షులు మాతంగి భద్రమ్మ, కార్యదర్శి నిమ్మల వెంకటరెడ్డి, నాయకులు నంద్యాల విజయ, మోదుగు అఖిల, అనిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కోట్ల సుజాత, పుట్ట జానకమ్మ, మాచనబోయిన మంగమ్మ, బుర్రి కవిత, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, అనిరెడ్డి మాధవి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలి


చిట్యాలటౌన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రభుత్వం ప్రకటించిన రైతుల రుణమాఫీ ఒకేసారి చేసి, రైతాంగంను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో శనివారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు లక్ష రూపాయల రుణ మాఫీ చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చే సాయం వడ్డీలకే సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విడతలవారిగా కాకుండా ఒకేసారి రుణమాఫీతో పాటు రైతుల నాలుగు సంవత్సరాల వడ్డీ భారం మొత్తం ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ జె.శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మాజీ జెడ్పీటీసీ మెంబర్ పామనుగుళ్ళ అచ్చాలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు నారబోయిన శ్రీనివాస్, శీలా రాజయ్య, రైతు సంఘం మండల నాయకులు లడే రాములు, మెట్టు నర్సింహా, సుర్కంటి బుచ్చిరెడ్డి, నెలికంటి నర్సింహా, గునగంటి కృష్ణయ్య, పెర్కా శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని ఒకేసారి మాఫీ చేయాలని, రుణ వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరించి, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు.శనివారం చండూరు మండల తహసిల్దార్ అర్చనరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలోరైతు సంఘం నాయకులుకొత్తపల్లి నరసింహ, బొందు సైదులు, చిట్టిమల్ల లింగయ్యతదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని ఒకేసారి చేయాలని రుణ వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పల్లేటి వెంకటయ్య, దశరథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయాలని శనివారం మండల రైతు సంఘం నాయకులు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొట్టం యాదయ్య, ఉప్పునూతల వెంకటయ్య, మేకల రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : రుణమాఫీని వెంటనే అమలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయలేదన్నారు. రుణమాఫీ అవుతుందని ఆలోచనలతో రైతుల బ్యాంకులో ఉన్న అప్పులు వడ్డీతో రెట్టింపు అయిందన్నారు. అసలు వడ్డీతో కలిపి మొత్తం రుణాన్ని ప్రభుత్వమే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామిరెడ్డి, ప్రణీత్ రెడ్డి, వెంకన్న ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల పార్టీ కార్యదర్శి, రైతు సంగం జిల్లా నాయకులు చలకానీ మల్లయ్య, నూనె గట్టయ్య డిమాండ్ చేశారు. శనివారం శాలిగౌరారం మండల కేంద్రంలో తహసిల్దార్‌కు రైతులకు లక్ష రూపాయల ఏకకాలంలో చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు జగన్, డెంకల లింగయ్య, ప్రజా సంఘాల నాయకులు జగన్, మక్కా బుచ్చి రాములు, సిర్పంగి అంజి, సింగరి వెంకన్న, రావుల యాదయ్య పాల్గొన్నారు.

బీసీ కులాల రుణ గడువు తేదీని పొడగించాలి

నవతెలంగాణ-చండూర్

బీసీ కులాలకు ప్రభుత్వం అందించే లోన్ గడువును తేదీని పొడిగించాలని బీజేవైఎం స్టడీ సర్కిల్ రాష్ట్ర కన్వీనర్ భూతరాజు శ్రీహరి శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలో ఉండే అన్ని కులాల వారికి ఈ అవకాశం కల్పించాలని, అర్హులైన ప్రతి ఒకరికి లోన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఊరచెరువు సమీపంలో వడ్డెర కులస్తుల శ్మశాన వాటికకు కావాల్సిన స్థలం కేటాయించడంతో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శనివారం వడ్డెర సంఘం నాయకులు సన్మానించారు.పట్టణ అధ్యక్షుడు చిట్యాల రామనాథరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్డెరసంఘం నాయకులు ఉప్పదళ బుచ్చయ్య, పల్లపు రామకృష్ణ, వేముల బాలరాజు, బండి బాలరాజు, బండి వెంకన్న, లక్ష్మీ, గురప్ప,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి రూ.75 వేల విరాళం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని మాచారం గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి తెలంగాణ ఉద్యమకారులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డ మురాహరిరెడ్డి రూ.75 వేలను విరాళంగా ఆలయ చైర్మెన్ బొల్లక బొబ్బయ్యకు శనివారం అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన దైవచింతన మానసిక ప్రశాంతతకు, క్రమశిక్షణ కలిగిన మానవ మనుగడకు ఎంతో దోహదం చేస్తుందన్నారు.ఆలయ కమిటీని ఆయన అభినందించారు.



శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఫాదర్స్‌డే

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శనివారం ఘనంగా ఫాదర్స్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణారావు మాట్లాడుతూ తల్లిదండ్రులను విద్య నేర్పిన గురువులను జీవితాంతం విద్యార్థులు గుర్తించుకునే విధంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి వారికి అవగాహన కల్పించామన్నారు.చిన్నతనం నుండి తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల వారు అనుసరించాల్సిన విధానాలను పద్ధతులను వివరించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు,పాఠశాల ఇన్‌చార్జి సంధ్యరమణ, శ్రీ కళాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండలం మొండిచింతతండాలో శనివారం రూ.20 లక్షలతో మంజూరైన నూతన గ్రామ పంచాయతీ భవనానికి సర్పంచ్ లావుడ్యా మోహన్ బాబునాయక్ ఆధ్వర్యంలో ఎంపీపీ నెమరు గొమ్ముల స్నేహలత, బీఆర్ఎస్ నాయకులు దూపటి రవీందర్ శంకుస్థాపన చేశారు.దుర్గామాతకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. బోనాలు సమర్పించారు.ఈ కార్యక్ర మంలో ఎంపీపీ స్నేహలత, బీఆర్ఎస్ నాయకులు రవీందర్, సర్పంచ్ మోహన్‌బాబునాయక్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జర్నలిస్టులను ఇండ్ల పట్టాల పేరుతో మోసగిస్తున్న ఎమ్మెల్యే

- **బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్**

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎన్నికల సమయం కాబట్టే జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు పేరుతో ఎమ్మెల్యే మోసగిస్తున్నాడని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.మీకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, మనస్సు ఉంటే మంచి ఏరియాలో ప్రభుత్వానికి సంబంధించిన స్థలమో లేకుంటే కొనుగోలు చేసో ఇవ్వాలి కానీ, ఇంతకుముందు పేదలకు కేటాయించిన లక్ష్మీపురం కాలనీ స్థలాలను లాక్కొని ఇవ్వడం కాదన్నారు.కేటాయించిన ఇండ్ల స్థలాలు వేర్వేరు చోట్ల మిగిలిన ప్లాట్లు ఇవ్వడం వలన వారిని గౌరవించినట్లు కాదు, జాలి చూపిస్తున్నట్లుగా భావిస్తున్నట్టు తెలిపారు.ఇండ్లస్థలాలన్ని ఒక చోట జర్నలిస్టుకాలనీ మాదిరిగా ఏర్పాటు చేసుకుని గౌరవప్రదంగా ఉండాలి కానీ, ఎన్నికలు వస్తున్నాయి కనుక గతంలో వేరొకరికి కేటాయించిన ఇండ్లస్థలాల్లో వారు ఆర్థిక పరిస్థితులు బాగోలేక కట్టుకోలేని కారణం చూపి వారి దగ్గర బలవంతంగా లాక్కోవడం భావ్యం కాదన్నారు.

నేడు కోదాడకు బస్సుయాత్ర రాక

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో బస్సుయాత్ర నేడు మండలపరిధిలోని కాపుగల్లు గ్రామానికి వస్తున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెలది పద్మావతి శనివారం కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18వ తేదీన మహబూబాబాద్‌లో బస్సు యాత్ర ప్రారంభమై 27వ తేదీన ఇబ్రహీంపట్నం జరిగే సభతో ముగుస్తుందని తెలిపారు.యాత్రల్లో పలు సంఘాల నాయకులు ప్రసంగిస్తారనిన్నారు.కార్మికులు, గుడిసెవాసులు పెద్దఎత్తున పాల్గొని బస్సుయాత్రను జయప్రదం చేయాలని కోరారు.



వైభవంగా గిరిజన దినోత్సవం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని చిన్నగారకుంట తండాలో సర్పంచ్ ధరావత్ శాలిబాయి అధ్యక్షతన వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కాగా సర్పంచ్ శాలిబాయి లంబాడాల కట్టుబొట్టు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, ప్రత్యేకాధికారి గిరి, ఏపీఓ రవి, పంచాయతీ కార్యదర్శి సతీష్, అంగన్వాడీలు శ్రీదేవి, కవిత లలిత, వార్డు సభ్యులు భీమా, పరంగినినగేష్, శ్రీను, నీలమ్మ, సైదా, బాలోజి పాల్గొన్నారు.

నూతన ఓట్ల నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-మోతె

నూతన ఓట్ల నమోదు చేసుకోవాలని తహసీల్దార్ యాదగిరి అన్నారు.శనివారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన బీఎల్ఓల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో చేర్పులు మార్పులు చేయాలన్నారు.పెండ్లి వెళ్లిపోయిన వారి ఓట్లను తొలగించాలన్నారు.ఈ సమావేశంలో రైతులు మన్సూర్‌అలీ, అజయ్ పాల్గొన్నారు.

యలమంద మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

- **మాజీ ఎమ్మెల్యేజూలకంటిరంగారెడ్డి**

నవతెలంగాణ-నేరేడుచర్ల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వాస యలమంద మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు..నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డుకు చెందిన వాస యలమంద (65)అనారోగ్య కారణాలతో మరణించారు.శనివారం జరిగిన ఆయన అంతిమయాత్రలో పాల్గొన్న రంగన్న ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ వాస యలమంద కుటుంబమంతా పార్టీ కోసం అహర్నిశలు పాటుపడిందన్నారు.అందులోనూ యలమంద చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. రాంపురం గ్రామ వార్డు సభ్యునిగా నాలుగు సార్లు,రెండుసార్లు ఉపసర్పంచ్‌గా, రెండుసార్లు సర్పంచ్‌గా సేవలందించారని కొనియాడారు.యలమంద లేని లోటు పార్టీకి తీరని లోటన్నారు.ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతుని కుటుంబానికి అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు,జిల్లా కమిటీ సభ్యులు కొదమకొండ నగేష్, సీఐటీయూ మండల కన్వీనర్ నీల రామ్మూర్తి ,సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య, అనెగంటి మీనయ్య, ఎడ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.



అంతిమయాత్రలో పాల్గొన్న జూలకంటి రంగారెడ్డి, తదితరులు

గిరిజనుల సమగ్రవికాసానికి ప్రభుత్వం కృషి

- **కలెక్టర్ వెంకట్రావు**

నవతెలంగాణ-చివ్వెంల

గిరిజనుల సమగ్ర వికాసానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని కలెక్టర్ డాక్టర్ వెంకట్రావు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సందర్భంగా జయరాంగుడితండాలో నిర్వహించిన తెలంగాణ గిరిజన దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా సంతు సేవాలాల్ మహారాజ్‌కు పూలమాలలేశారు.భోగ్ బండార్ పూజా కార్యక్రమం నిర్వహించారు. గిరిజన కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, పథకాలను ,వివరిస్తూ నూతనంగా ఏర్పాటు చేసిన లంబాడీతండా గ్రామపంచాయతీలలో గిరిజన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో 108 గిరిజన ఆవాసాలను నూతన గ్రామపంచాయతీ లుగా ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు వేడుకల్లో భాగంగా నేడు గ్రామపంచాయతీలో గిరిజన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజన బతుకుల్లో అతిపెద్ద మార్పు సంబంధించిందని ఇప్పుడు ప్రభుత్వం తండాల్లో ప్రజలకు సమాన అవకాశాలు కల్పిస్తుందన్నారు.అందుకు నిదర్శనంగా గిరిజన ఉత్సవాలను అందరితోపాటుగా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గిరిజనుల రిజర్వేషన్లు 6 శాతం నుండి 10 శాతానికి పెంచామన్నారు. గిరిజనుల్లో ఊహించని మార్పు జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా గిరిజనులు దీనిపై హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. తండాల్లో విద్యకు నోచుకోకుండా ఎంతోమంది గిరిజన పిల్లలు ఉన్నారని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో గిరిజన పాఠశాలలు, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసిందని, దీనిలో భాగంగా గిరిజన విద్యార్థులకు సూర్యాపేట జిల్లాలో 4 గిరిజన పాఠశాలలు 1 గిరిజన డిగ్రీ కళాశాల ఉన్నట్టు తెలిపారు.అనంతరం ముగ్గురు గిరిజనపెద్దలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్, సర్పంచ్ సుశీలపంతులు, డీటీడీఓ శంకర్, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీవో లక్ష్మిఎంపీఓ గోపి, ఏపీఓ నాగయ్య,ఏపీఎం రాంబాబు, మండల వ్యవసాయ అధికారి ఆశాకుమారి,ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

- **ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు ధర్నా**
- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ**

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఎస్సీ(బీ) హాస్టల్ వార్డెన్ రవిని సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వసతి గృహం ముందు శనివారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ ఎస్సీ బీ వసతి గృహవార్డెన్ రవి నెలరోజులకోసారి కూడా హాస్టల్‌కు రావడం లేదన్నారు.విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా విధుల పట్ల అలసత్వం వహిస్తున్నారన్నారు.మెనూసక్రమంగా అమలుచేయడం లేదని, మెనూ పాటించాలని అడిగిన విద్యార్థులపై అసభ్యపదజాలంతో దూషిస్తున్నారన్నారు.వసతి గృహగదులు, టాయిలెట్స్‌ను శుభ్రపర్చడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.వార్డెన్ రెగ్యులర్‌గా హాస్టల్‌కు రాకపోవడంతో వర్కర్లే వార్డెన్‌గా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.స్టోర్‌రూమ్, మెనూ పూర్తిగా వర్కర్ల ఇష్టానుసారంగా నడుస్తుందని విమర్శించారు. వార్డెన్‌ను ప్రశ్నించిన విద్యార్థులను బలవంతంగా హాస్టల్ నుండి పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి హాస్టల్‌ను సందర్శించి విధులను సక్రమంగా నిర్వర్తించని వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో మెనూ సక్రమంగా అమలు అయ్యేలా విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్‌కుమార్, నాయకులు జానుగణేష్, చందరస్వామి,సాయి, రవీందర్, నవీన్ ,వెంకటేశ్, సమీర్, రవి, శ్రీను,గణేష్, వంశీ, చరణ్, అజయ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు యలమంద మృతి



నవతెలంగాణ-నేరేడుచర్ల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వాస యలమంద శనివారం మృతి చెందారు.ఆయన భౌతికకాయాన్ని రాంపురంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమకొండ నగేశ్ సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన యలమంద చిన్నతనం నుండి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై పార్టీ సభ్యులుగా, గ్రామ శాఖ కార్యదర్శిగా ఆ ప్రాంత ప్రజల సమస్యలపై పోరాడిన గొప్ప నాయకుడన్నారు.సీఐటీయూ నాయకునిగా,ఉపసర్పంచ్‌గా,సర్పంచ్‌గా ప్రజల ప్రతినిధిగా ఉండి ఎలాంటి స్వార్థం లేకుండా పనిచేసిన నాయకులు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు.జోహార్లు అర్పించిన వారిలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంతప్రకాష్, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య, అనెగంటి మీనయ్య, నీలా రామ్మూర్తి, సీహెచ్.కృష్ణవేణి, ఎడ్లసైదులు, సట్టుశ్రీను, గుర్రం ఏసు, పాలకవీడు పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ పగడాల మట్టేష్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానదిలో శవం లభ్యం

- **ఏపీలోని పల్నాడు జిల్లా వాసిగా గుర్తింపు**

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని మట్టపల్లి వద్దగల కృష్ణానదిలో శనివారం శవం లభ్యమైనది.మృతుడు పల్నాడు జిల్లావాసిగా గుర్తించారు.ఎస్సై సీహెచ్.బాలకృష్ణ తెలిపిన విరాల ప్రకారం.. కృష్ణానదిలో శవం తేలియాడుతుందని సమాచారం మేరకు నది వద్దకువెళ్లి మృతదేహాన్ని బయటకుతీసి పోస్టుమార్టం నిమిత్తం ఏరియాస్పత్రికి తరలించారు.అనంతరం మృతి చెందింది పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన మాశెట్టి సుబ్రహ్మణ్యం(31)గా మృతుని బంధువులు గుర్తించారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.కాగా మృతుడు విదేశాలలో సాఫ్ట్‌వేర్‌గా పనిచేసి కరోనా సమయంలో గ్రామానికి వచ్చి ఇక్కడే ఉంటున్నాడు.5 నెలల కింద తండ్రి పల్నాడు జిల్లా దైదగ్రామంలో దైవదర్శనానికి వెళ్లి అక్కడి కృష్ణానదిలో పడి మృతి చెందాడు.మానసికంగా కృంగిపోయిన సుబ్రహ్మణ్యం కృష్ణాలో దూకి ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

క్యాస్ట్,ఇన్‌కమ్ సర్టిఫికెట్లు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్లను వెంటనే ఇవ్వాలని సర్వర్ పేరుతో లబ్ధిదారులను ఆఫీసు చుట్టూ తిప్పుకోవడం సరైనది కాదని, దానికి ప్రత్యామ్నాయం చూపించాలని కోరుతూ జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ వృత్తిదారుల పథకం అప్లికేషన్ కోసం అనేకమంది బీసీ లబ్ధిదారులు క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్ల కోసం సుమారు వారం, 15 రోజుల నుండి తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ మీసేవ చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.తిరుమలగిరి మండలకేంద్రం వ్యాపారపరంగా దినదినాభివృద్ధి చెందుతూ మున్సిపల్ కేంద్రంగా ఉన్న తిరుమలగిరిలో మీసేవ కేంద్రం ఒక్కటే ఉండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.మీసేవ కేంద్రం ఏర్పాటు చేయాలని అనేక దఫాలుగా అధికారులకు విన్నవించినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు.కార్యాలయం వద్ద తాగేందుకు మంచినీటి వసతి కూడా కల్పించలేదన్నారు.ఈ కార్యక్రమంలో మోష, ఆవనగంటి పున్నం వెంకట్‌రెడ్డి, అశోక్,సోమయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులుగా గౌతమ్‌రాజ్

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకనబోయిన రమణ ముదిరాజ్ ఆధ్వర్యంలో, సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని రాయనిగూడెం గ్రామానికి చెందిన గుడిసె గౌతమ్‌రాజ్‌ను సూర్యాపేట జిల్లా ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు,రాష్ట్ర యూత్ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్‌కుమార్‌ముదిరాజ్,కార్యదర్శి దోటిసాయిరామ్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మంచినీళ్ల పండుగ ఘనంగా నిర్వహించాలి

- **ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తెలంగాణ మంచినీళ్ల పండుగను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఇమాంపేటలోని తాగునీటి శుద్ధికేంద్రం వద్ద మంచినీళ్ల పండుగ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎక్కువగా పాల్గొనేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. జిల్లాలో మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి అవసానికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని తెలిపారు.తాగునీటి శుద్ధి కేంద్రం వద్ద స్టేజీ ఏర్పాట్లు అలాగే పలు ప్రాంతాలను పరిశీలించి కార్యక్రమాన్ని వచ్చే అతిథులు ప్రొటోకాల్ పాటించాలన్నారు.ఎండకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు, షామియానాలు ఏర్పాటు చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్, ఎస్సీ సురేష్, ఈఈలు ఇంటిగ్రేటెడ్ వెంకటేశ్వరరావు, పాపారావు, తహసీల్దార్ వెంకన్న పాల్గొన్నారు.



మేర సంఘం మండల అధ్యక్షునిగా రాజు

నాగారం : మండలపరిధిలోని ఈటూర్ గ్రామానికి చెందిన కీర్తి రాజును మేర సంఘం మండల అధ్యక్షునిగా ఎన్నికల పరిశీలకులు ఆరు నరేందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కీర్తి రాజు మాట్లా డుతూ తన ఎన్నికకు సహకరించిన సంఘం మండల కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం కమిటీ సభ్యులు వీరన్న, శంకరయ్య, చిలకమ్మ భాగ్యమ్మ, నాగయ్య, లక్ష్మీ, సోమయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



పల్లె ప్రకృతివనం అగ్గిపాలు

నవతెలంగాణ-నూతనకల్

పర్యవేక్షకుల నిర్లక్ష్యంతో పల్లె ప్రకృతివనం అగ్గిపాలైన సంఘటన మండల పరిధిలోని కొత్త తండాలో చోటుచేసుకుంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీకి లక్షలాది రూపాయలను వెచ్చించి పల్లె ప్రకృతివనాన్ని పెంచుతుంది.గ్రామపంచాయతీ సిబ్బంది సంబంధిత అధికారుల పర్యవేక్షణలోపంతో మండలపరిధిలోని అనేక గ్రామాలలో వేసవికాలంలో అగ్గిపాలవుతున్నాయి.ఈనూతన గ్రామపంచాయతీలో డిసెంబర్ 2020 సంవత్సరంలో 1200 మొక్కలను నాటారు.ప్రకృతివనంలో ఏర్పాటు చేసిన మొక్కల మధ్యలో ఏపుగా పెరిగిన గడ్డిని గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్‌గాని, ఉపాధికూలీల చేతగానీ అధికారులు తొలగించకపోవడం వల్ల గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఈ చెట్లు కాలిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన పల్లె ప్రకృతివనం ఈ విధంగా కాలిపోవడానికి అధికారుల పర్యవేక్షణాలోపమని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



ఘనంగా ఉత్తమ్ పద్మావతిరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మూడు రంగులతో ప్రత్యేకంగా తయారు చేసిన కేక్‌ను ఆమె కట్ చేశారు.టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు శాలువా,బొకేలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని ఎమ్మెల్యేగా గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఫ్లోర్‌లీడర్ కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, లంకెల నిరంజన్‌రెడ్డి,కర్రీ సుబ్బారావు, పట్టణ ఉపాధ్యక్షుడు బాగ్దాద్, బాయ్‌జాన్,అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాసరెడ్డి, మండలఅధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, అమినాబాద్ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, బాల్‌రెడ్డి ,పాలూరి సత్యనారాయణ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని మొరసకుంట తండాకి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు భూక్యా సుధాకర్ ఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి, అదే గ్రామానికి చెందిన లునావత్ నాగునాయక్ ఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరా మర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, మండలఅధ్యక్షులు తూముల సురేష్ రావు, శివనాయక్, మామిడి వెంకన్న, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



విత్తనాల షాపులు తనిఖీ



నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మండలంలోని విత్తన విక్రయ కేంద్రాలను శనివారం అంతర్జాతీయ విత్తన తనిఖీ బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్ షాప్ ల్లో అమ్మకానికి తెచ్చి ఉంచిన వరి,పత్తి విత్తనాలను పరిశీలించారు.డీలర్ వద్ద ఉన్న విత్తనాల లైసెన్లు,ఎప్పటినుంచి విత్తనాలు దిగుమతి చేసుకుంటున్నారు. దిగుమతి రసీదులు,అనుమతి సర్టిఫికెట్ లు పరిశీలించారు.కార్యక్రమంలో ఆలేరు ఏడీఏ వెంకటేశ్వర్,నారాయణపురం,రామన్నపేట, వలిగొండ మండల వ్యవసాయ అధికారులు జే.ఉమారాణీ, యాదగిరిరావు,అంజనీ పలు షాపు యజమానులు పాల్గొన్నారు.



హైబ్రిడ్ వరివిత్తనాలు వేయవద్దు

నవతెలంగాణ-అడ్డగూడూరు

రైతులు హైబ్రిడ్ వరి వంగడాలు ఒక్కపోస విత్తనాలు వేయవద్దని యాదగిరిగుట్ట ఏడిఏ డి.పద్మావతి అన్నారు. శనివారం మండలంలోని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ ,సీడ్స్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా డీలర్లు కు హైబ్రిడ్ వరి విత్తనాలు ఇవ్వవద్దని అవి నూక శాతం ఎక్కువగా వస్తున్నాయని మిల్లర్లు ఆ వడ్లను కొనడం లేదన్నారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు రైతుల చైతన్య చేయాలని చూచించారు. ఆమెతో పాటు ఎఏఓ ఎస్ లావణ్య, ఎంఏఓ ఎస్ పావణి, అడ్డగూడూరు ఏఓ బి .అరుణకుమారి ఉన్నారు.



మట్టి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఉపాధిహామీలో చేపట్టిన మండలంలోని శర్బనాపురం గ్రామంలో మట్టి రోడ్డు నిర్మాణ పనులను శనివారం మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకూ ఎంత వస్తుంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ పనిని గతంలో ప్రతిపాదన చేసిన విషయాలు గుర్తు చేస్తూ ఉపాధి పని యొక్క ఆవశ్యకతను తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డమీది నరేష్, కో ఆప్షన్ నెంబర్ గౌస్ ,ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత గ్రామస్తులు బోడ అశోక్ ,రామ చర్ల సిద్ధులు, మద్దెల కుమార్ ,కారే రమేష్ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



బహుజనుల రాజ్యాధికారంతోనే అభివృద్ధి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

బహుజనుల రాజ్యాధికారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి కొండమడుగు రాజు, ఆలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి మొరిగాడి శ్రీశైలం అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఎస్పీ ఆలేరు నియోజకవర్గం సమీక్షా సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు వల్లూరు సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. అనంతరంఆలేరు మండల ప్రధాన కార్యదర్శి గంధ మల్ల కార్తీకు తో కలసి పట్టణంలోని , గిరిజన బాలురా వసతి గృహం సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ బండారు రవి వర్ధన్, ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు వల్లూరు సుధాకర్, ఆలేరు నియోజకవర్గ కోశాధికారి చింతకింది సోమ రుషి, ఆలేరు మండల అధ్యక్షుడు సంఘీ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

పల్లె దవాఖాన పై సమావేశం

నవతెలంగాణ- భువనగిరిరూరల్




భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో పల్లె దావకానలోని (హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్) ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశం జరిగింది. కమిటీ చైర్‌పర్సన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పల్లె దవాఖాన ఉన్న సమస్యలను గుర్తిస్తూ వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కాంచన , ఏఎన్ఎం కిరణ్మయి , పంచాయతీ కార్యదర్శి జుబైర్, వార్డుమెంబర్ జూపల్లి మౌనిక సురేష్, గ్రామ పెద్దలు మాజీ ఉపసర్పంచ్ పాండాల మైసయ్య , ఆశ కార్యకర్తలు కసగోని లలిత, ఐలమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

మేధావులపై ఉపా కేసును వెంటనే ఎత్తేయాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు 2022 ఆగష్టు 19న పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య, ప్రజాపక్ష మేధావి ప్రొఫెసర్ జి.హరగోపాల్, పద్మజాషా తదితర 152 మంది ప్రజాసంఘాల నాయకులపై నమోదు చేసిన, రాజా ద్రోహం తప్పుడు కేసులను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం ఆ పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీ నాయకులు రమణా, లక్ష్మయ్య,గుంపిడి వెంకటేశ్వర్లు, వట్టం ఉపేందర్ , సీఎల్‌సీ అధ్యక్ష కార్యదర్శులు జి .లక్ష్మణ్,నారాయణ రావు,విమలక్క,ప్రొ.ఖాసిం 152 మందిపై తప్పుడు ఉపా కేసులు పెట్టారన్నారు. వి.సంధ్య నాలుగు దశబ్దాలకు పైగా మహిళల హక్కుల కోసం పోరాడుతున్నదన్నారు. వెంటనే కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లేపు అడ వయ్యా, టంగుటూరు సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దివిస్‌లో మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలోని దివిస్ పరిశ్రమలో శనివారం సనత్ నగర్‌లోని ఈఎస్ఐసి, ఎల్బీనగర్‌లోని రీజినల్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరంను దివిస్ జనరల్ మేనేజర్ పెంద్యాల సుధాకర్, దివిస్ పరిశ్రమ వైద్యాధికారి దయాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు వివిధ రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివిస్ అధికారులు శివప్రసాద్, వల్లూరి వెంకటరాజు , వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుట్ట తహసీల్దార్ సస్పెన్షన్

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

ఇటీవల నతెలంగాణలో వచ్చిన ధరణిపేరుతో దందా కథనానికి అధికారులు స్పందించారు. యాదగిరిగుట్ట తహసీల్దార్ శోభన్ బాబు రైతుల నుండి డబ్బులు డిమాండ్ చేయడం వైరల్‌కావడంతో అధికారులు అతనిపై సస్పెన్షన్ వేటు వేశారు. ఈ మేరకు తహసీల్దార్‌ను సస్పెండ్ చేస్తూ సీసీఎల్ఏ ఉత్తర్వులు జారీ చేశారు. రైతు నుండి లంచం అడిగింది నిజమేనని కావడంతో ప్రభుత్వం చర్య తీసుకుంది.

గిరిజన బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్



- ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ -బొమ్మలరామారం

గిరిజన బాంధవుడు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన దినోత్సవం సందర్భంగా పిల్లిగుంట్ల తండాలో ఏర్పాటుచేసిన సభలో జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ క్రిస్టీన చోంగ్తు, కలెక్టర్ పమేలాసత్పతితో కలిసి మాట్లాడారు. 500 జనాభా పైబడిన 3146 గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటుచేసి గిరిజనుల చిరకాల వాంఛను నెరవేర్చిన గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని వారు అన్నారు. 2014 నుండి 2023 వరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 53 వేల కోట్ల రూపాయలు గిరిజన సంక్షేమానికి ఖర్చుచేసినట్టు తెలిపారు. గతంలో ఉన్న 6శాతం రిజర్వేషన్‌ను 10 శాతంగా మార్చామని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మద్యం షాపుల్లో లైసెన్సుల్లో ఎస్టీలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడంతో 131 మంది ఎస్టీలకు వైన్ షాపుల ద్వారా లబ్ధి చేకూరిందని అన్నారు. ఎన్నో దశాబ్దాలుగా అమలుకు నోచుకోని పోడు భూముల సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 24 తేదీ నుండి పట్టాలను అందిస్తున్నారన్నారు. ఎస్టీలకు నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో కొత్తగా 94 గురుకులాలను వీటిలో 22 గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసుకుని గురుకుల విద్య ద్వారా గిరిజన విద్యార్థులకు ముఖ్యమంత్రి పెద్దపీట వేశారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బికునాయక్, ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ బాల్ నరసయ్య,తాసిల్దార్ పద్మా సుందర్, ఎంపీడీవో సరిత,ఎంఈఓ మాలిని, మండల కో ఆప్షన్ అదిల్,ఎంపిటిసి అనిత ఈశ్వర్ గౌడ్, సర్పంచ్ మోతి మున్యా నాయక్,ఉప సర్పంచ్ బాల్ సింగ్, సర్పంచులు మేడ బోయిన గణేష్,దామోదర్ గౌడ్, బట్కిరి బీరప్ప, %దీక్ష్మూ% నాయకులు,మన్నె శ్రీధర్. గొడుగు చంద్రమౌళి. కట్ట శ్రీకాంత్ గౌడ్. మైలారం రామకృష్ణ.బోనంకూర మల్లేష్.కూర వెంకటేష్. ఉపేందర్ ముదిరాజ్, నాయకులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : తెలంగాణ దశాబ్ది ఉ త్సవాలలో భాగం గా మండలంలో రెడ్డి నాయక్ తండ జరిగిన గిరిజనో త్సవం లో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ హాజరై, మాట్లాడారు. గిరిజన తాండా లలో ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్ళిళ్ళు చేయకుండా బాగా చదివించి ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని పై చదువులకు విదేశాలకు పంపించాలని కోరారు. ఈ తండా లో ర్యాలీ నిర్వహించి ,



గ్రామసభ నందు గిరిజన సంక్షేమ పథకాలు ప్రగతి నివేదిక చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, ఎంపీటీసీ గునుగుంట్ల కల్పన ,సర్పంచ్ మంజు నాయక్ ,మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు, మండల అభివృద్ధి అధికారి జి నరేందర్ రెడ్డి, ఎంపీఓ అనురాధ దేవి , ఏపీఓ బాలస్వామి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : రాష్ట్ర అవతరణ శతాబ్ది దినోత్సవ వేడుకల్లో భాగంగా గిరిజన దినోత్సవాన్ని శనివారం మండలంలోని కంది గడ్డలో ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామసభ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల కోసం చేపడుతున్న కార్యక్రమాలు పథకాలు ప్రజలకు అధికారులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనురాధ, ఎంపీ ఓ సలీం, సర్పంచ్ సుజాత ,పంచాయతీ కార్యదర్శి సర్వర్ నాయక్ ,ఉప సర్పంచ్ బోరీలాలు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



- ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ అన్నారు. శనివారం ఎంపీడీవో సమావేశం మందిరంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మన ఊరు మనబడి కార్యక్రమం పై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా ప్రైవేటు పాఠశాలలను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ నాతో పాటుగా అగ్రవర్ణ పేద కుటుంబాలకు ఉపయోగము జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి , ఎంఈఓ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుట్ట మున్సిపాలిటీకి బెస్ట్ ఇన్నోవేటివ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవార్డు

- కేటీఆర్ చేతుల మీదుగా అందుకున్న చైర్‌పర్సన్ ఎరుకల సుధా హెమెందర్ గౌడ్

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి మొట్టమొదటిసారిగా రాష్ట్రస్థాయి బెస్ట్ ఇన్నోవేటివ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ విభాగంలో అవార్డు వరించింది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్



చేతుల మీదుగా హైదరాబాదులోనే శిల్పకళా వేదికలో జరిగిన పట్టణ ప్రగతి దినోత్సవంలో గుట్ట చైర్‌పర్సన్ ఏరుకల సుదా హెమెందర్ గౌడ్ అవార్డును అందుకున్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుట్ట మున్సిపాలిటీకి మొట్టమొదటిసారిగా రాష్ట్రస్థాయి అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఆశీస్సులతోనే అవార్డు వచ్చిందన్నారు.మున్సిపల్ పాలకవర్గం స్టాపు అందరి కృషి పట్టణ ప్రజల ఆశీస్సులతో ఈ అవార్డు మున్సిపాలిటీకి దక్కిందని తెలిపారు.అవార్డు ప్రధాన ఉత్సవంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ కూడా ఉన్నారు.

లక్ష పంట రుణ మాఫీనీ వెంటనే అమలు చేయాలి



- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ -రామన్నపేట

గత ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన లక్ష రూపాయల పంట రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 లో ఎన్నికల సమయంలో లక్ష రూపాయలు ఋణ మాఫీ ని ఏక కాలంలో చేస్తామని కెసిఆర్ హామి ఇచ్చి నాలుగు సంవత్సరాలు గడిచినా అమలు కాలేదన్నారు. ఋణాలు మాఫీ కాకపోవ డంతో ప్రయివేటు వ్యక్తులవద్ద అప్పులు చేసి తిరిగి చెల్లించలేక రైతాంగం తీవ్ర నష్టపోతున్నారన్నారు. బ్యాంకు లో పాస్ పుస్తకాలు ఉండడం మూలంగా వేరే చోట అప్పు తెచ్చుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి రైతులు సుమారుగా 60 వేల రూపాయలు వడ్డీ కట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముప్పై ఆరు లక్షలమంది కి ఋణాలు మాఫీ కావాల్సి ఉండగా కొంతమందికి మాత్రమే ముప్పై మూడు వేల రూపాయల వరకు మాఫీ చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలుపుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మండల, జిల్లా కేంద్రాల్లో రైతాంగంతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, గాదె నరేందర్, బల్గూరి అంజయ్య, కందుల హనుమంతు, గొరిగె సోములు, వేముల సైదులు, పిట్టల శ్రీనివాస్, దోమలపల్లి నర్సింహ్మా, కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పిల్లల విద్యా సామర్థ్యాన్ని పెంచాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



మూడు దశాబ్దాల కాలంగా విద్యా సామర్థ్యాలు సాధించుట లో విద్యార్థులు వెనుకబడి ఉన్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వాల తప్పనిసరి బాధ్యత అని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొడారి వెంకటేష్, సీ ఆర్ పీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల వినోద్ కుమార్ లు అన్నారు. శనివారం మండలంలోని హనుమపురం గ్రామంలో విద్యా సామర్థ్యాన్ని పరిశీలన చేసిన అనంతరం వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం లో సుమారు 26 జిల్లాల్లో రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, రాష్ట్రంలో సుమారు 500 మండల విద్యాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, సుమారు 4 వేల పాఠశాలల్లో రెగ్యులర్ ప్రధానోపాధ్యాయులు లేరని, సబ్జెక్టు టీచర్ల ఖాళీలున్నాయని వారున్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, 2020 మార్చిలో తొలగించిన విద్యా వాలంటీర్ల ను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరిశీలన చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శు లకు నివేదిక పంపిస్తామని వారున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుమగంటి వెంకటేష్, సామాజిక కార్యకర్తలు రంగాదివ్య, ఏనుగు రాధ, గ్రామస్థులు ఏనుగు మల్లారెడ్డి ,6,7,8,9 తరగతులకు చెందిన ప్రభుత్వ/ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు పాల్గొన్నారు.

విత్తనాలు అధిక ధరలకు బ్లాక్ మార్కెట్లో అమ్మితే కఠిన చర్యలు



నవతెలంగాణ-మోత్కూరు

విత్తనాలు, ఎరువులు అమ్మే దుకాణా దారులు పత్తి విత్తనాలను అధిక ధరలకు, బ్లాక్ మార్కెట్లో అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ యాదాద్రి జిల్లా సహాయ సంచాలకులు పద్మావతి హెచ్చరించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో భువనగిరి, గుండాల మండలాల వ్యవసాయాధి. కారులబృందం శనివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలో ఉన్న విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మే దుకాణాలను అధికారులు తనిఖీ చేశారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లు, ఇన్ వాయిసులు, బిల్ బుక్కులు పరిశీలించారు. షాపుల వద్ద స్టాక్ బోర్డులు, షాపుల లైసెన్సు ప్రదర్శించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని, అధిక ధరలకు అమ్మినా, బ్లాక్ మార్కెట్ కు తరలించినా క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతులు షాపుల్లో కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు రసీదులు తీసుకోవాలని, పంట కాలం పూర్తయ్యే వరకు వాటిని భద్రపర్చుకోవాలని సూచించారు. తనిఖీల్లో భువనగిరి, గుండాల, ఏవోలు ఎస్.పావని, ఎస్.లావణ్య, కె.స్వప్న పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

నాగారం: సూర్యాపేట జిల్లాలో ఈనెల 24న నిర్వహించనున్న పీవైఎల్ 8వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి కూనుకుంట్ల సైదులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శనివారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గణేష్, ఉపేందర్, నర్సింగ్ లింగయ్య, కడారి సైదులు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 24న మంత్రి కేటీఆర్ తిరుమలగిరి పట్టణానికి రానున్నారని, ఈ సందర్భంగా నిర్వహించనున్న బహిరంగసభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి కోరారు.శనివారం మండలంలోని తాటిపాముల గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో గ్రామశాఖ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సందీప్‌యాదవ్‌పై దాడి హేయం

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థి సంఘ నాయకులు ఉప్పల సందీప్‌యాదవ్‌పై భౌతిక దాడి దుర్మార్గపు చర్య అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆత్మకూర్ఎస్ మండలం దాసారం దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి సందీప్‌యాదవ్‌ను అడ్డగించి బెదిరించి కొట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.దాడి చేసిన వారిపై కేసునమోదు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులు చేస్తాం... చంపుతామని బెదిరించడం అప్రజాస్వామికమన్నారు.ప్రొఫెసర్ హరిగోపాల్‌పై ఉపా చట్టం పై కేసు నమోదు చేయడం రాజ్యాంగానికి విరుద్ధమన్నారు.ఈ సమావేశంలో రేవంతన్న సైన్యం నియోజకవర్గ నాయకులు జలంధర్ భగత్, వడ్డేపల్లి కోటేష్,ప్రేమ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

మంచినీళ్ల పండుగను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలపరిధిలోని చిల్పకుంట్లలో ఆదివారం జరిగే మంచినీళ్ల పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఅర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్యయాదవ్ కోరారు.శనివారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్‌తో పాటు మండల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొనే కార్యక్రమానికి అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిగౌడ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి, పన్నాల మల్లారెడ్డి, సైదిరెడ్డి, బిక్కి బుచ్చయ్యగౌడ్, మోహన్‌రావు, కొచ్చర్లబాబు, బత్తులవిజయ్, రేస్ వెంకటేశ్వర్లు,కనకటి మహేష్ పాల్గొన్నారు.

సుదర్శన హోమం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని గోపలాయపల్లి గ్రామంలో గల శ్రీవారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంపై శనివారం. రోహిణి నక్షత్రమును పురస్కరించుకొని ఘనంగా సుదర్శన హెూమాన్ని నిర్వహించారు. ఈ సుదర్శన హెూమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మ కర్త కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి - రాజేశ్వరి దేవి, మేనేజర్ అంబటి నాగిరెడ్డి , యగ్య స్వామి భాగవతుల వంశీ కృష్ణమాచార్యులు దేవేందర్ గౌడ్ - సుజాత,వెంకట రమణారావు. అనురాధ,చంద్రయ్య ముత్తమ్మ,దుర్గారావు రమణ రాకేష్ - మౌనిక, శ్రీనివాస్ - పద్మ విశ్వేశ్వర రావు - నివిత, శ్యాం సుందర్ - బృందావని, శ్రీనివాస్- జయంతి, దశరథ్ - శైలజ, శ్రీకాంత్ - సునీత, శ్రీనివాసులు - లక్ష్మీ, రాంబాబు - అనిత ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన కల్లూరి చంద్రయ్య (62) అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం విషయం తెలుసుకున్న గుత్తా అమిత్‌రెడ్డి అంత్యక్రియలకు పదిహేను వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఇటీవల ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన ఉరుమడ్ల గ్రామానికి చెందిన జన్నపాల మహేష్(20) కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ మొత్తాన్ని మృతుల కుటుంబీకులకు ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, దోటి బిక్షం, రాచమల్ల వెంకన్న, దండంపెల్లి శివ, బోయ సాయి, బొంగు శంకరయ్య మర్రి అశోక్ పవన్, కోనేటి కృష్ణ అందజేశారు.

హిందూ కులాల దళితులకే రిజర్వేషన్లు అమలు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి (ఎస్ సి ఆర్ పి ఎస్) నల్గొండ జిల్లా అధ్యక్షులు వగ్గు గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్లపై స్థానిక నల్లగొండ పట్టణంలో స్టేయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో రౌండ్ టేబుల్ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారేడు మోహన్, ఏబీవీపీ మాజీ జాతీయ అధ్యక్షులు పీ.మురళి మనోహర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మతం మారిన దళితులకు, ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వాలా వద్దా అనే విషయంపై కేంద్రం కేజీ బాలకిషన్ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, కమిషన్ ఎవ్వరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా పాత రిజర్వేషన్ల విధానాన్ని కొనసాగించేలా కేంద్రానికి నివేదిక ఇవ్వాలని అందరు అభిప్రాయ పడ్డారు. కులం లేని మతాలలోకి మారి కులాధారమైన రిజర్వేషన్లు మాకు కూడా కావాలని అడగడం చట్ట విరుద్ధమని ఇది భారత రాజ్యాంగ స్ఫూర్తికి, అంబేద్కర్ ఆలోచన విధానానికి వ్యతిరేకమైనదని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత, ప్రజా,హిందూ సంఘాలు పాల్గొని, కేవలం హిందూ కులాల దళితులకు మాత్రమే ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బలరాం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నరసింహ, ఎస్సీ



మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతేపాక సాంబయ్య, జాతీయ ఉపాధ్యక్షులు కురిమిళ్ళ రాంప్రసాద్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్, దళిత నాయకులు చింత ముత్యాలరావు, కొత్తపల్లి ప్రమోద్, ఎన్నమల్ల మహేష్, బొజ్జ నాగయ్య, చింత హరిప్రసాద్, పిట్టల శ్రీనివాస్, మామిడి శ్రవణ్, సంగె పాక రాంబాబు, నరసింహ, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



షాపింగ్ కాంప్లెక్స్ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-నాగార్జున సాగర్

నందికొండ మున్సిపాలిటీ పైలాన్‌కాలనీలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా శనివారం ఒక కోటి యాభై లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న 10 నూతన షాపింగ్ కాంప్లెక్స్ పనులను మున్సిపల్ చైర్పర్సన్ కర్ణ అనుష రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బిన్నీ , కమిషనర్ రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రమ్మనంద రెడ్డి , మున్సిపల్ ఏ.ఈ. వెన్నల్ కుమార్, బ్రమ్మం, అనిల్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.



ఆర్థికశాస్త్రం విభాగంలో కవిరాజుకు డాక్టరేట్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఆర్థిక శాస్త్రం విభాగంలో శ్రీ కవిరాజు డాక్టరేట్ పట్టాను శనివారం అందుకున్నారు. ఆర్థిక శాస్త్ర విభాగం అధిపతి, ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి పర్యవేక్షణలో 'జన్యు మార్పిడి పత్తి సాగు యొక్క ఆర్థిక ప్రభావం, తెలంగాణ జిల్లాల పరిశీలన' అనే అంశంపై పరిశోధించి పరిశోధన పత్రాన్ని సమర్పించి నందుకుగాను డాక్టరేట్ అందుకున్నారు. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన కవిరాజు ఇక్కడే పీజీ అభ్యసించి, తమ గురువు వద్దనే పరిశోధన సైతం కొనసాగించి డాక్టరేట్ అదుకోవడం పట్ల గురువులు డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి, డాక్టర్ కెవి.శశిధర్, డాక్టర్ జి.పండరయ్య, డాక్టర్ ఒగ్గు సైదులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.అరుణప్రియ, డాక్టర్ ఆకుల రవి, డాక్టర్ లక్ష్మీప్రభ తదితర అధ్యాపకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

యూనిఫామ్, బ్యాగ్‌లు వితరణ

నార్కట్‌పల్లి :మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్, బ్యాగ్‌లను బండ అమృతారెడ్డి కొడుకు, కోడలు భారతీయ విద్యా భవన్ పాఠశాల డైరెక్టర్ బండ రమాదేవి అశోక్‌రెడ్డి శనివారం విద్యార్థులకు వితరణ చేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ పిల్లలకు మెరుగైన విద్యను అందించడం కోసం వారు భవిష్యత్‌లో ఉన్నత స్థాయి పొందడం కోసం కావాల్సిన సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి బాషపాక రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుంకరి యాదయ్యకు డాక్టరేట్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నల్లగొండ మండలం శేషమ్మగూడెం గ్రామస్తుడు సుంకరి యాదయ్యకు రసాయన శాస్త్రం విభాగంలో పరిశోధనకు గాను మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుండి శనివారం డాక్టరేట్ పట్టా అందుకున్నారు. రసాయన శాస్త్రం విభాగం అధ్యాపకురాలు డాక్టర్ ఎం. జ్యోతి పర్యవేక్షణలో ' సింథసిస్ బయోలాజికల్ ఎవల్యుయేషన్ అండ్ డాకింగ్ స్టడీస్ ఆఫ్ బెంజో తయోజోల్, బెంజిమిడజోల్, థైనో తయోజోల్స్, పైరిడిన్ డెరివేటివ్స్' అనే అంశంపై పరిశోధించి



పరిశోధన పత్రాన్ని సమర్పించి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. పరిశోధించిన ఈ మూలకాలు ఫార్మా రంగంలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ క్యాన్సర్, యాంటీ ఇన్ఫమేటరీ ఔషధాల తయారీలో ఉపయుక్తంగా ఉంటుందని తెలియజేశారు. పేదరికం కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన సుంకరి యాదయ్య అనేక అవాంతరాలను అధిగమించి సమాజానికి ఉపయుక్తమైన పరిశోధన చేసినందుకు గాను ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి, ఓఎస్‌డి ఆచార్య అల్వాల రవి, రసాయన శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ దోమల రమేష్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అన్నపూర్ణ, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిర్యాల రమేష్ ఇతర అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

తండాలను జీపీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

నవతెలంగాణ-మర్రిగూడ

తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మర్రిగూడ మండలం రాజపేట తండాలో నిర్వహించిన గిరిజన ఉత్సవంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు రిజర్వేషన్లను ఆరు శాతం నుండి 10 శాతానికి పెంచిందన్నారు. ఇంజనీరింగ్, వైద్య కళాశాలలో గిరిజనులకు సీట్లు పెంచడం జరిగిందని హైదరాబాద్‌లో గిరిజనుల కోసం బంజారా భవన్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తండావాసులు తమ సాంప్రదాయ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు, సర్పంచ్ సక్కుబాయి బిచ్చు నాయక్, ఏపీఎం సంకు హరి, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.



తండాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

తండాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాధం సంపత్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సావాలలో భాగంగా శనివారం మండలంలోని ధన్ సింగ్ తండా గ్రామ పంచాయతీలో తెలంగాణ గిరిజనోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సంత్ సేవాలాల్, ఆంజనేయ స్వామి దర్శించుకోన్నారు. కార్యక్రమం ఏర్పాటు చేసిన గిరిజన నాయకులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలను చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంప్లి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య, ఏఐబిఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు బిక్షనాయక్, గ్రామ సర్పంచ్ సలహాదారులు దూప్ సింగ్ నాయక్, ఉప సర్పంచ్ బాలి దేశ్య నాయక్, మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్, మండల యూత్ అధ్యక్షులు జాటావత్ రమేష్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ బూడిద హరికృష్ణ, మండల రైతు అధ్యక్షులు పగడాల పెద్దిరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు హనుమా నాయక్, పాల్గొన్నారు.



డ్రంకన్‌డ్రైవ్‌లోపట్టుబడినవారికి జైలు శిక్ష, జరిమానా

యాదగిరిగుట్ట రూరల్: మద్యం సేవించి వాహనం నడుపుతూ యాదాద్రి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 18 మంది వ్యక్తులకు శనివారం ఆలేరు జెఎఫ్‌సిఎం కోర్టు జైలు శిక్ష, జరిమానాలు విధించింది. వివరాలు ఇలా ఉన్నాయి, 11 మందికి కేవలం 2000 రూపాయలు జరిమానా విధించారు. ఆరుగురికి 2000 రూపాయల జరిమానా, ఒక రోజు జైలు శిక్ష విధించారు. ఒకరికి 2000 రూపాయల జరిమానా, రెండు రోజులు జైలు శిక్ష విధించారు. జరిమానా మొత్తం రు.36,000 వీటిలో టూవీలర్ 08, త్రీ వీలర్ 1, ఫోర్ వీలర్ 9 ఉన్నాయి.డ్రంకన్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కల్పించినట్టు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ తెలిపారు.



బొల్లెపల్లి కాల్వలోకి మూసీనీటిని విడుదల చేయాలి

భువనగిరి: బీబీనగర్ భువనగిరి మండలాలకు సంబంధించిన రైతులు వరి నాట్లు వేసుకునే సమయం ఆసన్నమైనందున వెంకిర్యాల చెరువు నుండి బొల్లేపల్లి కాల్వలోకి మూసీనీటిను విడుదల చేయాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ డిమాండ్ చేశారు .శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి నీటిని విడుదల చేయాలని నిరసన తెలిపారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్,కౌన్సిలర్లు ఖైరంకొండ వెంకటేష్, పడిగేల రేణుక ప్రదీప్ జిల్లా దళిత కాంగ్రెస్ అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్ సేవాదళ్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజ్, మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాకోటి రాము, బెండ శ్రీనివాస్, శివ, ఉపేందర్ పాల్గొన్నారు.



ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో శనివారం యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బీసా కిరణ్ గౌడ్ అన్నకి, ఇటీవల ప్రమాదంలో గాయపడి కోలు కుంటున్న సందర్భంగా వారిని పరామర్శించి కల్లూరి రాంచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యాసాగర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కందగట్ల నరేందర్, చాడ సురేందర్ రెడ్డి, గందమల్ల రవి, చెకిలం శ్రీను, సుంకరి సత్యనారాయణ, పూర్ణ,తదితరులు పాల్గొన్నారు.



నందీశ్వర్‌గౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పురపాలక పరిధిలోని రామ్ నగర్ లో టీడీపీ సీనియర్ నాయకులు చేవగోని రమేష్ గౌడ్ కుమారుడు నందీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, సీపీఐ(ఎం) ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్, మున్సిపల్ సహాయ కార్యదర్శి దండ అరుణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు బొడిగె బాలకృష్ణ గౌడ్, పాల్గొని చిరంజీవి నందీశ్వర్ గౌడ్ ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి నందీశ్వర్ గౌడ్ తల్లిదండ్రులు రమేష్ గౌడ్ మహాలక్ష్మి, తాతయ్య నానమ్మ చేవగోని యాదమ్మ , చేవగోని ఇస్తారి పాత్రికేయులు ఎర్ర సాని సతీష్ యాదవ్, ఆరుట్ల లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగు రమేష్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గుంత

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి చిట్యాల రహదారిలో మండల పరిధిలోని అనాజిపురం గ్రామ స్టేజి వద్ద రోడ్డు మధ్యలో రంధ్రం పడింది. దీనివల్ల వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కూడా ఇక్కడే రంధ్రం పడటం వల్ల చాలామంది ప్రయాణికులు గాయపడ్డారు. అప్పుడు తాత్కాలికంగా మరమ్మతులు చేసి వదిలి వేయడం వల్ల ప్రస్తుతం మరల రంధ్రం ఏర్పడింది. వెంటనే రోడ్డు, భవనాల శాఖ అధికారులు స్పందించి గుంతను పూడ్చి ప్రయాణికులను ప్రమాదాల బారి నుండి కాపాడాలని పలువురు కోరుతున్నారు. వర్షాకాలం వచ్చిందని వెంటనే మరమ్మతులు చేయకపోతే చాల ప్రమాదాలు జరుగుతాయని పేర్కొంటున్నారు.

వెంటనే గుంతను పూడ్చాలి

సీపీఐ(ఎం) గ్రూప్ వన్ శాఖ కార్యదర్శి ఎదునూరి వెంకటేశం

భువనగిరి చిట్యాల ప్రధాన రహదారి అనాజిపురం ఎక్స్ రోడ్డు సమీపంలో ప్రధాన రహదారి మధ్యలో గుంత పడి కందకం లాగా తయారైంది. వెంటనే గుంతను పూడ్చి వాహనదారులు ఇబ్బందులను తీర్చాలి.





హనుమంతరావును కలిసిన ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మాజీ ఎంపీ హనుమంతరావు జన్మదినం సందర్భంగా మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వీట్లు , పండ్లు పంపిణీ చేశారు.

కనకరాజు కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

టీడీపీ మండలం ప్రధాన కార్యదర్శి ఎనబోయిన కనకరాజు తండ్రి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న భువనగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మన్నె సంజీవరావు వారి తండ్రి పరామర్శించి, వారికి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్, రేగు బీరప్ప పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు ఫస్ట్ లెవెల్ చెకప్



నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్ చెక్ కార్యక్రమంలో భాగంగా శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డి .శ్రీనివాసరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సీపీఐ(ఎం) నాయకులు కొండమడుగు నర్సింహ, బీఎస్పీ నాయకులు బట్టు రామచంద్రయ్య, సీపీఐ నాయకులు ఏశాల అశోక్, పుట్ట రమేష్, బీజేపీ నాయకులు భాస్కర్, రమేష్, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, రాహుల్ , వైఎస్ఆర్‌టీపీ నాయకులు ఎండి.అతహర్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్

సురేశ్, అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - రాజాపేట

పట్టణ కేంద్రానికి చెందిన గద్ద లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె కుటుంబానికి శనివారరి గొంగిడి ఫౌండేషన్ ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా శ్రీరామ్ ఫౌండేషన్ వారు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు భాస్కర్ గౌడ్, కాకల ఉపేందర్, యశ్వంత్ సిద్దులు, శ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్ గౌడ్, నర్సింగరావు, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.



అప్పుల రాష్ట్రంగా తెలంగాణ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఒకవైపు తెలంగాణ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని, దశాబ్ది ఉత్సవాలతో ప్రజాధనం వృధా అవుతుందని వైఎస్సార్‌టీపీ ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ గ్యార నరేష్ అన్నారు.ఆలేరు పట్టణంలో రహదారి బంగ్లా వద్ద ఆ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి,సంక్షేమ పథకాలు ఇంకా కండ్ల ముందే కానిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మైనార్టీ అధ్యక్షుడు షేక్ జానిమీయ,కొంపల్లి సందీప్,రగాళ్ళ విష్ణు,ఎర్ర శేఖర్,రగాళ్ళ విజయ్,తదితరులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ లోన్ల దరఖాస్తు గడువును జూలై 10 వరకు పెంచాలి

నవతెలంగాణ -వలిగొండ

ప్రభుత్వం బీసీ కులాల్లో ఉన్న ఎంబీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం కింద లోన్లు మంజూరు చేయడానికి ఇచ్చిన ఈ నెల 20వ తేదీ నుండి జులై 10 వరకు గడువును పొడిగించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం బీసీ కులాల్లో ఉన్న ఎంబీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సహకారం కింద ఇస్తామని ప్రకటించి గడువు తేదీని ఈనెల 20 వరకు మాత్రమే అవకాశం ఇచ్చిందని కానీ సుమారు వలిగొండ మండలంలో 6000 మంది కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకోగా సర్వర్ ప్రాబ్లం ఉందని పేరుతో సర్టిఫికెట్లు వారి చేతికి అందడం లేదని దీనివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

బీసీ బంధు పథకం ప్రకటించాలి

నవతెలంగాణ -భువనగిరి

తెలంగాణ రాష్ట్రంలో బీసీ జాబితాలోని అన్ని కులాలకు ప్రభుత్వం వెంటనే బీసీ బందు ప్రకటించాలని వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని కాంగ్రెస్ ఓబీసీ విభాగం జిల్లా అధ్యక్షులు గోదా రాహుల్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ బెండ శ్రీకాంత్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతి మల్లేష్ యాదవ్ , జిల్లా కో ఆర్డినేటర్ లు జంగిటి రవి , రంగ హరీష్ గౌడ్ , జిల్లా కార్యదర్శులు గడ్డం వెంకటేష్ , జంగయ్య యాదవ్ పాల్గొన్నారు.

రైలు కిందపడి యువకుని ఆత్మహత్య

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని నాగారం-గొల్లేపల్లి గ్రామాల మధ్య గల రైల్వే ట్రాక్ పై యువకుడు ఆత్మహత్య పాల్పడిన సంఘటన శనివారం మధ్యాహ్నం జరిగింది. మృతుడు నాగారం గ్రామానికి చెందిన నామ పృథ్వీ (24) గా రైల్వే పోలీసులు గుర్తించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పాఠశాల తనిఖీ

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కందిగడ్డ తండ గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ ప్రాథమిక పాఠశాలను శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులచే అక్షరాలు చదివించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీఓ సలీం, సర్పంచ్ సుజాత, పంచాయతీ కార్యదర్శి సర్వర్ నాయక్ ,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దొర ప్రభుత్వాన్ని దూరం పెడదాం..

- దేశానికి దశ.. దిశను నిర్ణయించిన జిల్లా నల్లగొండ
- గుత్తా పొద్దు తిరుగుడు పువ్వు
- మంత్రి వల్ల ఉపయోగం లేదు
- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అనేక రకాలుగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని.. స్వేచ్ఛగా బతకలేక పోతున్నామని..లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తొలగించి.. దొర ప్రభుత్వాన్ని దూరం పెట్టాలని ప్రజలు కోరుతున్నట్లు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తెలిపారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా శనివారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ చౌరస్తాలో ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు. నల్లగొండ జిల్లాకు ఘనమైన చరిత్ర ఉందని రాష్ట్రానికే కాదు దేశానికి దశ.. దిశను నిర్ణయించిన ఘనత జిల్లా నాయకులకు ఉందని పేర్కొన్నారు. రావి నారాయణరెడ్డి, బీఎన్.రెడ్డి, మల్లు స్వరాజ్యం, పురుషోత్తంరెడ్డి, ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ధర్మ బిక్షం, ఇలా ప్రతి ఒక్కరు ప్రజలకు ఆదర్శవంతమైన పాలనను అందించి రాష్ట్రాన్ని, దేశాన్ని శాసించారని గుర్తు చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఓ ప్రొద్దుతిరుగుడు పువ్వని అన్నారు. అధికారం కోసం టిడిపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను మారుతూ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం దౌర్భాగకరమన్నారు. గతంలో ఏ ఎం ఆర్ పి ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకపోతే రాజీనామాకు సిద్ధపడ్డ గుత్తా సుఖేందర్ రెడ్డి నేడు రాష్ట్ర ఏర్పాటు జరిగి 10 సంవత్సరాలు గడిచిన ప్రాజెక్టులకు ఒక్క రూపాయి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించకుంటే నేడు ఎందుకు రాజీనామా చేయడం లేదని.. ప్రగతి భవన్ కు ఎందుకు వెళ్లడం లేదని ఈ సందర్భంగా ప్రశ్నించారు. జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి జగదీశ్వర్ రెడ్డి ని నక్కలగండి, డిండి ప్రాజెక్టుల గురించి ప్రశ్నిస్తే నాగార్జునసాగర్ నుండి ప్రతి సంవత్సరం నీళ్లు ఇస్తున్నామని పేర్కొంటున్నారని తెలిపారు. ప్రాజెక్టు కట్టిన తర్వాత నీళ్లు ఎలాగూ వస్తాయని.. మంత్రిగా ఉండి జిల్లాలో ప్రాజెక్టు కట్టమని అడిగితే ఇంజనీర్లు నీళ్ల కోసం పెట్టే లష్కర్ల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రి పదవి గురించి మాట్లాడమంటే లష్కర్ల గురించి మాట్లాడే మంత్రి వల్ల జిల్లాకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. రాష్ట్రం వస్తే ఉద్యోగం, నీళు వస్తాయని ప్రజలు ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నక్కలగండి టన్నెల్, డిండి ప్రాజెక్టులు కావాలని పనులు ప్రారంభిస్తే నేడు ఒక్క రూపాయి కూడా ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రాష్ట్రంతో పాటు నల్లగొండ జిల్లాలో అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ వల్ల నీళ్లు వచ్చాయని లక్షలలో ఇల్లు కట్టించి ఇచ్చారని ఆరోగ్యశ్రీ కార్డులు ఇచ్చిందని విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్ ఇచ్చి ప్రోత్సహించిందని పేర్కొన్నారు. నిరుద్యోగులు 9 సంవత్సరాలుగా ఉద్యోగాలు లేక పిచ్చివాళ్లై తిరుగుతూ ఉంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. సోడా బండ్లు పెట్టుకొని చెప్పులు కుట్టుకుంటూ వివిధ షాపులలో పనులు చేస్తూన నిరుద్యోగుల భవిష్యత్తు నేడు ప్రశ్నార్ధకంగా మారింది అన్నారు. రాబోయే కాలంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చాక రేషన్ కార్డులు, 500 రూపాయలకే గ్యాస్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని, సెంటు భూమిలేని వారికి కూలి బందు పెట్టి సంవత్సరానికి 12 వేల రూపాయలు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముందు కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహ రెడ్డి, నల్లగొండ ఎంపీపీ మనమిద్దె సుమన్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టైగర్ అమ్మ టైగర్....

స్పష్టంగా కనిపించిన వర్గ పోరు



పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా జిల్లా కేంద్రానికి వచ్చిన భట్టి విక్రమార్క పా దయాత్రలో కాంగ్రెస్ వర్గ పోరు మరొకసారి స్పష్టంగా కనిపించింది. దేవరకొండ రోడ్డులోని నేషనల్ ఫంక్షన్ హాల్ వద్దకు పాదయాత్ర చేరుకోగానే టైగర్ అమ్మ టైగర్ కోమటిరెడ్డి టైగర్.. టైగర్ అమ్మ టైగర్ దుబ్బాక నరసింహ రెడ్డి టైగర్ అంటూ ఇరువర్గాల అనుచరుల మధ్య తోపులాట జరిగింది. ఒకరి వర్గాన్ని ఒకరు నెట్టు వేసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని గడియారం చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోను వర్గా పోరు కనిపించింది. నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి చైతన్య రథం ఎక్కి పాదయాత్రకు తాము మాత్రమే స్వాగతం పలుకుతున్నామని కోమటిరెడ్డి వర్గీయులు తప్ప మిగతావారు రథాన్ని దిగాలని చెప్పడంతో అప్పటివరకు రథం పైనే ఉన్న పీసీసీ ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్ అక్కడి నుండి వెళ్లిపోయారు. పక్కనే ఉన్న దుబ్బాక నరసింహారెడ్డి మౌనంగా ఉండి పోయారు. ఉదయం నుండి పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో పాల్గొంటానని చెప్పిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాకపోవడం వర్గపోరును చూసిన జిల్లా ప్రజలు కాంగ్రెస్ నాయకులను చూసి పలువిధాలుగా చర్చించుకున్నారు.



విద్యా కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్

నవతెలంగాణ-నిడమనూరు

ప్రయివేటీ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టం తేవాలని ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ కార్యదర్శి కోరే రమేష్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పుట్టగొడుగులు పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలలు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ట్యూషన్ ఫీజు డొనేషన్ ఫీజు పేర్లతో పేద మధ్యతరగతి విద్యార్థులు తల్లిదండ్రులు దగ్గర నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ చూసి చూడనట్టుగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. తక్షణమే విద్యా హక్కు చట్టం ప్రకారం ఫీజులు నియంత్రణ చట్టం ఏర్పాటు చేసి అమలు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. సమస్యలతో స్వాగతం పలుకుతున్న ప్రభుత్వ బడులకు సరిపడ నిధులు విడుదల చేసి ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్, గోపి, పవన్, శివ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల అలవాట్లపై దృష్టి పెట్టండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పిల్లల అలవాట్ల పై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సిద్ధం రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం స్కూల్స్, కాలేజీలు ప్రారంభం అయ్యాయని 8 నుంచి ఇంటర్ చదివే పిల్లలు ఫ్యాషన్ కోసం సిగరెట్లు తాగడం చేస్తున్నారని, తర్వాత చిన్నగా మందుకు తరువాత గంజాయికి అలవాటు పడుతున్నారని పేర్కొన్నారు.. ముఖ్యంగా లోకల్‌గా ఉండే గ్యాంగ్ లీడర్లు, అదేదో హీరోయిజం అనుకోనివాళ్ళతోని,వీళ్లతోని తిరిగి అనవరమైన గోడవలోకి వెళ్లడం ,చెడు అలవాట్లు నేర్చుకోవడం వంటివి చేస్తున్నారని తెలిపారు. మరి ఎక్కువగా పేద,మధ్య తరగతి కుటుంబలకు చెందిన పిల్లలే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ప్రతి రోజు మీ పిల్లలపై దృష్టి పెట్టి టైంకి స్కూల్,కాలేజి కి వెళ్తున్నాడా లేదా ,ఎవరి తో తిరుగుతున్నారో,ఎవరి తో స్నేహం చేస్తున్నారో తెలుసుకోవాలని పేర్కొన్నారు. మీ పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఈ వయస్సులో పిల్లలను చెడు అలవాట్ల నుండి ,చెడు స్నేహాలవెంటనుండి కాపాడుకోవాల్సిన బాధ్యత పూర్తిగా తల్లిదండ్రులదే అని సూచించారు. మీ పిల్లలకి మంచి భవిష్యతు అందించాలని తల్లిదండ్రులను కోరారు.



విద్యతోనే విద్యార్థులకు భవిష్యత్తు

- బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి
- విద్యార్థులకు ఉచితంగా బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-నిడమనూరు

విద్యతోనే విద్యార్దులకు మంచి భవిష్యత్తు ఉంటుందనీ బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆయన జన్మదినం సందర్భంగా విద్యార్దులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా బ్యాగులను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడారు. పుట్టిన గడ్డకు తన వంతుగా అభివృద్ధి చేయాలనే సంకల్పం తో ఏర్పాటు చేసిందే బుసిరెడ్డీ ఫౌండేషన్ అని తెలిపారు. బుసిరెడ్డి పాండురంగా రెడ్డీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రం నుండి అయన అభిమానులు త్రిపురారం మండలం మర్రిగుడెం వరకూ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లావురి బాలునాయక్, పాటశాల ప్రధానోపాధ్యాయులు కర్నాటి శ్రీను, కుమార్ , మండల రైతూ సమన్వయ సమితి అధ్యక్షుడు అంకతి వెంకట రమణ, దిలిఫ్ కుమార్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



గిరిజనోత్సవ వేడుకలు

నవతెలంగాణ-చండూర్

ధర్మ తండాలో గిరిజన ఉత్సవం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం గట్టుపల మండల కేంద్రంలోని ఆవాసమైన ధర్మ తండాలో గ్రామ సర్పంచ్ కుమారి ఈడెం రోజా గిరిజన ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన గురుకుల పాఠశాలలో జూనియర్ కాలేజీలో డిగ్రీ కాలేజీలు అంశాలపై వివరించారు. తండాలోని సమస్యలను తండావాసులతో మాట్లాడి తెలుసుకున్నారు తండాలో అవసరమైన మౌలిక వసతుల గురించి ఎమ్మెల్యే కి తెలిపి పరిష్కరిస్తామని తెలిపారు. గట్టుప్పల్ నుండి ధర్మా తండా వరకు మంజూరైన బీటు రోడ్డు విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం ఐదవ వార్డు సభ్యులు అఖిల శంకరయ్య గురు నాయక్ హర్ష నాయక్ కోటా నాయక్ రాజ్యా నాయక్ ధర్మానాయక్ లక్ష్మి ఓడి టిఆర్ఎస్ నాయకులు గణేష్ రాములు రమేష్ వెంకటేష్ సురేష్ యాదవ్ సైదులు పాల్గొన్నారు.



జానారెడ్డి హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి హయాంలోనే నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని, బీఆర్ఎస్ పరిపాలనలో అభివృద్ధి శూన్యమని జానారెడ్డి తనయుడు, కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర నాయకుడు జైవీర్‌రెడ్డి అన్నారు. శనివారం గిరిజన చైతన్య పాదయాత్రలో భాగంగా నాలుగో రోజు మండలంలోని రంగుండ్ల, లక్ష్మీపురం, ఎల్లాపురం తండ, చెకోలం తండ, పిల్లిగుండ్ల తండా, ఎర్ర చెరువు తండా జాల్ తండ వరకు కొనసాగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గతంలో రంగుండ్ల గ్రామంలో పూరి గుడిసెలు కాలిపోగా జానారెడ్డి ఇల్లు ఇల్లు తిరిగి 600 మందికి ఇల్లు కట్టించిన ఘనత ఆయన దేనన్నారు. రంగూండ్ల , గాత్ తండా, తూటి పేట తండ ,ఎల్లాపురంతండల గ్రామాలకు లింకు రోడ్లను వేయించినది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, 18 సంవత్సరాలు నిండి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తారని తెలిపారు. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డిలిగేట్ నెంబర్ కర్నాటి లింగారెడ్డి, యూత్ జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం సాగర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణనాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కలసాని చంద్రశేఖర్, మండల యూత్ అధ్యక్షుడు అంజి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు మేరావత్ మునినాయక్, హాలియా పట్టణాధ్యక్షుడు వెంపటి శ్రీను, కాంగ్రెస్ నాయకులు డీలర్ బాలునాయక్, నాగెండ్ల చిన్న భాస్కర్‌రెడ్డి, పాండునాయక్, బద్దెల వెంకన్న, హరినాయక్, శాగం గోపి, అక్రమ్, మురళినాయక్, భాషనాయక్ తదితరులు పాల్గొన్నారు.